ఈ వారము
వెలువడిన
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
మీరు
చూచినారా?

ఆంధ్రపత్రిక

అమృతాంజనము

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 330 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 5-3-1959 Reg. No. M. 1118 4 పుటలు 7 నయాపైసలు

30/063

'ప్రతి పక్షాలతో సహకరించడం ఓటి పడవలో ప్రయాణం వంటిదే'

బెర్లిన్, జర్మనీలపై కృష్చేవ్ మాక్మిలన్‌ల రాజకీయ విభేదాలు

అన్ని రాజ్యాలు కలిసి పరిష్కారం ఆలోచించాలని సంయుక్త విజ్ఞప్తి

మాస్కో మంతనాలు ముగింపు: త్వరలో వాషింగ్టన్ వెడతానని బ్రిటిష్‌ప్రధాని వెల్లడి

మాస్కో, మార్చి 3: మాస్కోలో బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ రష్యా ప్రధాని శ్రీ నికితా క్రుష్చేవ్‌లమధ్య జరిగిన సమాలోచనలవల్ల ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గురించి ఈ రెండు దేశాల ప్రభుత్వాల అభిప్రాయాలు ఎట్లా వుంటున్నది ఒకరికి ఒకరికి బాగా అర్థంఅయి, ముందుముందు ఈ సమస్యల గూర్చి జరిగే చర్చలకు తగిన ప్రాతిపదికలు ఏర్పడ్డాయి అని ఈ మాస్కో మంతనాల అనంతరం వెలువడ్డ సమిష్టి అధికార ప్రకటనలో వెల్లడి చేయబడింది.

ఈ మంతనాలలో వీరిద్దరు ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకున్నారేగాని, ఏదో ఒక ఒప్పందం కుదుర్చుకోడానికిగాను ఈ సంభాషణలను సాగించలేదని, ఈసందర్భంలో జర్మన్ శాంతిసందిని గురించి, జర్మన్ సమస్యనుగురించి వీరు చర్చించారు. ఈ సమస్యలలో ఇమిడివున్న రాజకీయ పరామర్శలనుగురించి ఏకార్థమతులు [illegible] గారని గూడా ఈ ప్రకటన [illegible] పేర్కొన్నది.

[illegible] తేలినంతు సమస్యలు అతి ప్రధానమైనవని బిటిష్ వెంటనే పరిష్కరించుకోవలసిన అవసరం వున్నదని బ్రిటిష్ ప్రధానమంత్రి గుర్తించారు. అందువల్ల ఈ సమస్యలతో సంబంధం వున్న అన్ని రాజ్యాలు కలుసుకొని, వీటిని పరిష్కరించుకోడానికి అనువైన మార్గాలనుగూర్చి అన్వేషించడం అవసరం అని వీరు గుర్తించారు. ఈసమస్యలు పేర్కొనుటకు గనుక తగిన ప్రాతిపదికలు ఏర్పడితే, అప్పుడు బర్లిన్ శాంతిని, భద్రతను పాటించడానికి మార్గం ఏర్పడుతుందని గూడా వీరు అనుకున్నారు అని ఈ ప్రకటన చెబుతోంది.

రష్యాలో బ్రిటిష్ ప్రధానమంత్రి పర్యటనం పూర్తిఅయిన తరువాత ఈ ప్రకటన వెలువడింది. దీనిమీద శ్రీ మాక్మిలన్, శ్రీ క్రుష్చేవ్‌లు ఇద్దరూ సంతకాలు చేశారు.

బర్లిన్ పాత్ర

ఇందులో ఇంకా ఈవిధంగా వుంది: "ఈ సందర్భంలో (అంటే జర్మనీ వ్యవహారం సందర్భంలో) కొన్ని కొన్ని సంగతులనుగూర్చి చర్చించేవీలు వుంది. బర్లిన్‌లో కొన్నిప్రాంతాలలో సైన్యాలను ఆయుధాలను తగ్గించడం ద్వారా, బర్లిన్‌కు భద్రతను చేకూర్చడాన్ని గురించి ఆలోచించవచ్చు. ఈ సమస్యలు జరిగితే, అవి పరిగా నిర్ణయించబడుతున్నది, లేనిది, చూడడానికి, పర్యవేక్షణాన్ని గూడా ఏర్పాటు చేయవచ్చు

అణ్వస్త్రపరీక్షలు

"అణ్వస్త్రాల వ్యవహారం ఈ రెండు దేశాలూగూడా, ఈ ఆయుధాలను పూర్తిగా నిషేధించి, అణుశక్తిని శాంతియుతమైన ప్రయోజనాలకు వినియోగించాలన్న పరమలక్ష్యాన్ని సాధించుకునే పని చేస్తున్నాయి.

"ఈ సందర్భంలో ఈ రెండు దేశాలు, ఇప్పుడు జనీవాలో జరుగుతున్న అణ్వస్త్ర పరీక్షానివారక సమాలోచనలనుగురించి, చర్చించాయి. ఈ విషయంలో ఏదోఒకరకమైన ఒప్పందాన్ని కుదుర్చుకోవాలనే పట్టుదలను, కృతనిశ్చయబుద్ధిని ప్రకటించాయి.

వాణిజ్యం

"రష్యాతో బ్రిటిష్ వర్తక వాణిజ్య సంబంధాలను పెంచుకోనే విషయమై గూడా పిద్దరు ఈ సందర్భంలో చర్చించారు. అయితే ఇప్పుడు దీన్నిగూర్చి అంతా ఎక్కువగా మాట్లాడుకోవలసిన అవసరం లేకపోయింది కాబట్టి, త్వరలోనే, ఒక మంత్రి స్థాయి, ఒక ప్రతినిధివర్గాన్ని పంపించడానికి, ఏర్పాటుగా మంతి

(2 వ పేజీ చూడుడు)

'మీ మా శాశ్వతమైత్రి లక్ష్యం'

మాక్మిలన్‌సుసాగనంపుతూ క్రుష్చేవ్ ప్రసంగం

లండన్, మార్చి 3: "మీ మా మధ్య మైత్రి అన్ని తరగాలను తీర్చి, మీ మా ప్రజలమధ్య, ప్రభుత్వాలమధ్య శాశ్వతమైన సహకార సహవాసాలను పాదిండడమే మా లక్ష్యం" అని రష్యా ప్రధాని శ్రీ క్రుష్చేవ్ బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌ను సాగనంపుతూ, మాస్కోలోని సుంకోవో విమానాశ్రయంలో ఉద్ఘాటించారు.

ఈ సందర్భంలో శ్రీ క్రుష్చేవ్ ఇంకా ఇల్లా అన్నారు: మీరు మాతో చెప్పిన విషయాలు, మా తో మాట్లాడేందుకు చాలా సంతోషంగావుంది. ఈ సందర్భంలో మేము అంతర్జాతీయ సమస్యలనుగురించి, జర్మన్ సమస్యనుగురించి, మా అభిప్రాయాలు ఎట్లాఉన్నదీ మీకు తెలియజేశాము. మీరుగూడా మీ అభిప్రాయాలు ఏమిటో తెలియజేశారు. మీ అభిప్రాయం మాకు అర్థమైందనుకుంటున్నాము. అట్లాగే మా అభిప్రాయాలు మీకు అర్థమైవుండాలి.

"మీతో సహకరించి పని చేయాలని, శాంతిని పాదించాలని మాకు గట్టిగా వున్నదని, అందుకోసం మేము చేయగలిందంతా చేస్తామని మీకు ఇస్తున్నాను.

జర్మన్ సమస్య

"జర్మన్ సమస్యలో మేము ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నాము. అందుకు అర్థం వుంది. ఇది జరిగిన యుద్ధం వల్ల మన అందరికీ సంక్రమించిన సమస్య దీన్ని పరిష్కరించుకుంటే తక్కిన సమస్యలన్నీ తేలికఅయి పోతాయని మా భావం. అందుకే ఈ శ్రద్ధ చూపిస్తున్నాము.

"మీరూ, మేమూగూడా రెండు ప్రపంచ యుద్ధాలను చూచాము. మీగు మొదటి ప్రపంచయుద్ధంలో పని చేయబడ్డారు. అందులో మూడుపార్టులు తీతిగాత్రులు గూడా అయినారు. రెండో ప్రపంచ యుద్ధంలో పెద్ద ఉద్యోగాల్లోవున్నారు, యుద్ధంఅంటే ఎంతి ఘోరం పైందో, మనం అంతా చవిచూచివున్నాము. అందువల్ల ఇంకో యుద్ధం రాకుండా, మనం చెయ్యగల్గిందంతా చేయవలసివుంది.

"ప్రపంచ సమస్యలను గురించి మా అభిప్రాయాలు మీగు మీ అభిప్రాయాలు మేము విన్నాము. మీగు ఈ విషయాలను గురించి మీమంత్రులతో మాటాడండి; మేము మామంత్రులతో మాట్లాడుతాము.

"మీ మా మధ్య తగాదాలు చాలావున్నాయి. ఒక తగాదా తీర్చాక ఒక తగాదాను తేల్చుకుంటూ సహజీవన సూత్రాలను అనుసరించి అందరిమధ్యా స్నేహాన్ని బంధాలను పెంచుకోడానికి కృషి చేసుకోవచ్చు. తగాదాలు ద్వైపాక్షికంగా పరిష్కారం అవుతాయి. తగాయి. వాటిని సమితి ధర్మాలను అనుసరించి

(2 వ పేజీ చూడుడు)

మాక్మిలన్‌కు ఐక్ ఆహ్వానం

రష్యాతో సంప్రతింపుల గురించి చర్చించడానికి

వాషింగ్టన్, మార్చి 3: అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌ను వాషింగ్టన్‌కు ఆహ్వానించారు.

'పారిస్ యూనియన్'లో మీగు జరిగిన సంప్రతింపులను గురించి మాట్లాడుకోవాలి. మీకు వీలైనప్పుడు రండి' అని ఐసెన్‌హోవర్ మాక్మిలన్‌కు కబురు చేశారు.

దీనికి శ్రీ మాక్మిలన్ వెంటనే సంతోషిస్తారనే నమ్మకం వున్నదనీ, ఈ ఇద్దరు వ్యక్తులూ ఎప్పుడు ఎక్కడ కలుసుకుంటారో అప్పుడే చెప్పగలనికి వీలు లేదనీ వైట్‌హౌస్ ప్రతినిధి చెప్పారు.

ఎన్. జి. ఓ ల వేతనాల విషయంలో రుజువైందని ముఖ్యమంత్రి ప్రకటన

"మంత్రుల, అధికారుల అవినీతి గురించి దృష్టాంతాలు చూపితే విచారణకు సిద్ధం"

హైదరాబాదు, మార్చి 4: "ప్రతిపక్షాన్ని ప్రతిపక్షంగానే చూడాలికాని దానితో సహకారం కూడదు. ప్రతిపక్షంవారి సహకారం స్వీకరించడం చిల్లి పడవలో ప్రయాణం లాంటిది. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల నిర్ణయం సందర్భంలో ఈ విషయం తేలిపోయింది" అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి రాష్ట్ర శాసనసభలో ఇవాళ చెప్పారు.

మంత్రులలో అవినీతికి సంబంధించిన నిర్దుష్టమైన దృష్టాంతరం ఒక్కటి చూపినా హైకోర్టు న్యాయమూర్తిచేత విచారణ చేయిస్తానని హామీనిచ్చారు శ్రీ సంజీవరెడ్డి ఈసందర్భంలో ఇచ్చారు.

ఎన్. జి. ఓ ల వేతనాల

"వాస్తవానికి ఉద్యోగులసమస్య గురించి నేను, ఆర్థిక మంత్రి అదివరకే పూర్తిగా వివరించాం. వేతనాల సంఘం పరిశీలించవలసిందని ప్రభుత్వం నిర్ణయించిన అంశాలలో లోపం వుందని శ్రీ పిల్లలమర్రి బాలకేశ్వర్లు ఇప్పుడు అనడం వింతగావుంది. ఈ అంశాలను ప్రభుత్వం రహస్యంగా వుంచలేదు. వీటిని పరిశీలించాలని శ్రీ సుందరయ్య చేసిన సూచనను అంగీకరించిన తరువాతే వీటిపైకుదిని నిర్ణయం తీసుకున్నాం.

"తమ వాయకునిపై తమకు నమ్మకం పోయిందనీ, ఈ సమస్యపట్ల ఆలోచనను మార్చుకున్నామని ప్రతిపక్షాల వారు నేరుగా చెప్తే తేలిందరం కూర్చుంటే వార్లం. కాని ఇప్పుడు ఇల్లాంటి ఖంటే పాసులు, నివర్సులు చెప్తే ప్రయోజనం ఏమిటికి? శ్రీ సుందరయ్య పద్నెనరకు కలిపివుండి అప్పుడు కమిటీ సిఫార్సులలో అవకతవకలనిలు ఏమైనా వుంటే పరిశీలిద్దామని చెప్పే నైజత్వం మాడ్డ విరికి లేకపోయింది. తమ వాయకుడిని, మమ్ములను కూడ గంగలో ముంచాలని వీరు చూస్తున్నారు. ఈ పద్ధతిని ఇప్పటికైనా మార్చుకోవమని విజ్ఞప్తి చేస్తున్నాను.

"అవినీతి" ఆరోపణలు

కేవలం మంత్రుల ప్రయాణ ఖర్చుల కోసమే రు 146000 లు కేటాయించామనడం సరికాదు. ఇందులో మంత్రులతోపాటు ప్రయాణించే సిబ్బంది బత్తెములూడ వుంది. ఇది ఏమంత ఎక్కువ కాదు. మన రాష్ట్రం చాల విశాలమైనది. ప్రయాణం కోసం ఖర్చు కాకుండా ఎల్లా వుంటుందికి? మంత్రులు హామీ ఇస్తున్నారు సందర్భించి తగిన చేయాలని కొందరు సూచించారు. ఇందువల్ల ప్రయోజనం వుందనుకోను. ప్రాజక్టులు లాంటివి పరిశీలించేటప్పుడు పాంకేతిక నిపుణుల సహాయం లేకుండా ఏమి చేయగలం?

మంత్రులలోను, ఉద్యోగులలోను అవినీతి వుందని ఆరోపించడం కొందరికి పరిపాటి. ఏదైనా నిర్దుష్టంగా ఫలానా చోట అక్రమం జరిగిందంటే హైకోర్టు న్యాయమూర్తిచేత విచారణ చేయిస్తానని ఇదివరకే చెప్పాను ఇప్పుడు చెపుతున్నాను. ఉద్యోగులలో లంచగొండితనం చిన్నయాలుకూడ సీనియర్ ఉద్యోగులచేత నివారణ చేయిస్తాం. కడపజిల్లాలో కలెక్టరుకు కూడా దోపిడితో సంబంధం వుందని శ్రీ రత్నసభాపతి చేసిన ఆరోపణ అత్యంతహేయమైనది. గౌరవ సభ్యుడు సమ్మతిస్తే రికార్డులోకు సభ్యుడి ని ఆయనవంట పంపిస్తాను. జిల్లాచిరాణకు లీడ్పడుమని కోరుతున్నాను.

పరిపాలన లోపాలు

పరిపాలనలో కొన్ని లోపాలు లేక

(2 వ పేజీ చూడుడు)

సెత్, మిల్లువస్త్రాలఉత్పత్తి తగ్గించడం జరగదు

లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 3: భారతప్రభుత్వం మిల్లు వస్త్రోత్పత్తినిగాని చేనేత వస్త్రోత్పత్తినిగాని పరిమితం చేయదలచలేదు. శ్రీ బిమల్ ఘోష్ ప్రశ్నకు సమాధానంగా వాణిజ్య, పరిశ్రమల ఉపమంత్రి శ్రీ సలీమ్ చంద్ర లోక్‌సభలో చెప్పారు.

మిల్లు వస్త్రాల ఉత్పత్తిని పరిమితం చేయాలని మదరాసు ప్రభుత్వం వారు సూచించారా? సూచిస్తే ఎంత తగ్గించాలని సూచించారు? అని శ్రీ బిమల్ ఘోష్ అడిగారు.

మిల్లుల వస్త్రోత్పత్తిని 4600 మిలియన్ గజాలకు పరిమితం చేయాలని మదరాసు ప్రభుత్వంవారు సూచించిన మాట వాస్తవమే నంటూ శ్రీ సలీమ్ చంద్ర ఇంకా ఇల్లా అన్నారు.

"మదరాసు ప్రభుత్వం జవుళి పరిశ్రమ పరిశీలన సంఘం సూచనలతో ఏకీభవించలేదు. ద్వితీయ ప్రణాళికాకాలంలో చేనేత వస్త్రోత్పత్తి ప్రమాణమును 2500 మిలియన్ గజాలనుండి 2100 గజాలకు తగ్గించాలని ఈ విచారణ సంఘం సూచించారు. అంతేగాక మదరాసు ప్రభుత్వం తగ్గింపు అవసరమైతే మిల్లు వస్త్రోత్పత్తిని తగ్గించాలని, మిల్లు పరిశ్రమకు నిర్ణయించిన గరిష్ఠ పరిమితి 5800 మిలియన్ గజాలను 92% కి తగ్గించాలని కోరారు. చేనేత ఉత్పత్తిని పరిమితం చేస్తారనే అనుమానం మీ దటహుళాసుదరాసు ప్రభుత్వంవారు పైమాటవలన చెప్పి వుండవచ్చును." అని వాణిజ్య, పరిశ్రమల ఉపమంత్రి చెప్పారు.

చేనేతవారికి సహాయం

సహకారసంస్థలక్రిందనున్నా చేనేత వారికి సహాయం విషయంలో 1957 లో అఖిలభారత చేనేత మండలి తెలిపిన సిఫార్సులలో రెండు సిఫార్సులను మాత్రం భారత ప్రభుత్వం అంగీకరించినట్లు శ్రీ రామన్‌ను ఇన్వాలీ లోక్ సభలో ఉపమంత్రి చెప్పారు.

చేనేత రంగంలో సహకారపద్ధతిని ప్రోత్సహించాలని భారత ప్రభుత్వం నిశ్చయించుకోవటమే అందుకు కారణం అని మంత్రి అన్నారు.

పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయి దేశాయి శ్రీరామనాథన్ కెట్టిగూరికు నూటికి 70 వంతులకు పైగా చేనేత వస్త్రాలు సహకార రంగంలో తయారు అవుతున్నాయని తెలియజేశారు.

సహకార సంఘాలకు వెలువలవున్న చేతవారికి సహాయం చేయటానికి మరో పథకం త్వరలో అమలు జరుగుతోందనీ ఇటీవలతందిన కొన్ని ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నారని వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చెప్పారు.

ఎగుమతుల అభివృద్ధి పథకం క్రింద సహకార సంఘాల క్రింద లేని చేత వారికూడ రంగుల దిగుమతికి సౌకర్యాలు వున్నాయనికూడ శ్రీ శాస్త్రి మంత్రి తెలిపారు.

బెంగాల్ సభాపతిపై అవిశ్వాస తీర్మానం

కలకత్తా, మార్చి 3: ఇవ్వాళ బెంగాల్ శాసనసభలో సభాపతి, శ్రీ శంకరదాస్ బెనర్జీ తనపై వచ్చిన అవిశ్వాస తీర్మానమును, దాఖలు చేసుకున్నారు.

రాజ్యాధిపతి, మంత్రులు, రాజధాని లోని సిబ్బంది పద్దుక్రింద 1,87,88,900 రూపాయలు శేషాయించవలని ముఖ్యమంత్రిచేసిన అభ్యర్థనపై రెండురోజుల నుంచి జరుగుతున్న చర్చకు సమాధానం ఇస్తూ శ్రీ సంజీవరెడ్డి ఇల్లా అన్నారు.

ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చిన తరువాతి ఆయన అభ్యర్థనను శాసనసభ సంజూరుచేసింది. అంతకుముందు కొంత తీర్మానము లన్నిటిని సభవారు నిరాకరించారు. మంత్రులు అనవసరంగా కోట్యం కలిగించుకొని పరిపాలనను తమ వర్గంకోసం, రాజకీయాలకోసం వినియోగించుకుంటున్నారని డెమొక్రటిక్ పార్టీ వాయకుడు డాక్టరు చెన్నారెడ్డి పెట్టిన కొత్త తీర్మానంపైవోటింగ్ తీసుకోగా అనుకూలంగా 55 ప్రతికూలంగా 143 ఓట్లతో వీగిపోయింది.

"దేశ ఆర్థిక పరిస్థితిని మించి ఉన్న తాధికారులు, మంత్రులు వారి జీతాలను ఖర్చులను తగ్గించుకొని ఆదర్శంగా పాదుపుచేయ మనుకొనందుకు "జడ్డా వరపయ్య (కమ్యూనిస్టు) ప్రవేశపెట్టిన కొత్త తీర్మానానికి అనుకూలంగా 56 వ్యతిరేకంగా 145 ఓట్లు వచ్చాయి.

చర్చసందర్భంలో సభ్యులు చేసిన విమర్శలకు ప్రత్యేకంగా సమాధానం చెప్పించుకొని ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు. వారిల్లా ప్రసంగించారు:

ఎన్. జి. వేల వేతనాలు

"వాస్తవానికి ఉద్యోగులసమస్య గురించి నేను, ఆర్థిక మంత్రి అదివరకే పూర్తిగా వివరించాం. వేతనాల సంఘం పరిశీలించవలసిందని ప్రభుత్వం నిర్ణయించిన అంశాలలో లోపం వుందని శ్రీ పిల్లలమర్రి బాలకేశ్వర్లు ఇప్పుడు అనడం వింతగావుంది. ఈ అంశాలను ప్రభుత్వం రహస్యంగా వుంచలేదు. వీటిని పరిశీలించాలని శ్రీ సుందరయ్య చేసిన సూచనను అంగీకరించిన తరువాతే వీటిపైకుదిని నిర్ణయం తీసుకున్నాం.

"తమ వాయకునిపై తమకు నమ్మకం పోయిందనీ, ఈ సమస్యపట్ల ఆలోచనను మార్చుకున్నామని ప్రతిపక్షాల వారు నేరుగా చెప్తే తేలిందరం కూర్చుంటే వార్లం. కాని ఇప్పుడు ఇల్లాంటి ఖంటే పాసులు, నివర్సులు చెప్తే ప్రయోజనం ఏమిటికి? శ్రీ సుందరయ్య పద్నెనరకు కలిపివుండి అప్పుడు కమిటీ సిఫార్సులలో అవకతవకలనిలు ఏమైనా వుంటే పరిశీలిద్దామని చెప్పే నైజత్వం మాడ్డ విరికి లేకపోయింది. తమ వాయకుడిని, మమ్ములను కూడ గంగలో ముంచాలని వీరు చూస్తున్నారు. ఈ పద్ధతిని ఇప్పటికైనా మార్చుకోవమని విజ్ఞప్తి చేస్తున్నాను.

"అవినీతి" ఆరోపణలు

కేవలం మంత్రుల ప్రయాణ ఖర్చుల కోసమే రు 146000 లు కేటాయించామనడం సరికాదు. ఇందులో మంత్రులతోపాటు ప్రయాణించే సిబ్బంది బత్తెములూడ వుంది. ఇది ఏమంత ఎక్కువ కాదు. మన రాష్ట్రం చాల విశాలమైనది. ప్రయాణం కోసం ఖర్చు కాకుండా ఎల్లా వుంటుందికి? మంత్రులు హామీ ఇస్తున్నారు సందర్భించి తగిన చేయాలని కొందరు సూచించారు. ఇందువల్ల ప్రయోజనం వుందనుకోను. ప్రాజక్టులు లాంటివి పరిశీలించేటప్పుడు పాంకేతిక నిపుణుల సహాయం లేకుండా ఏమి చేయగలం?

మంత్రులలోను, ఉద్యోగులలోను అవినీతి వుందని ఆరోపించడం కొందరికి పరిపాటి. ఏదైనా నిర్దుష్టంగా ఫలానా చోట అక్రమం జరిగిందంటే హైకోర్టు న్యాయమూర్తిచేత విచారణ చేయిస్తానని ఇదివరకే చెప్పాను ఇప్పుడు చెపుతున్నాను. ఉద్యోగులలో లంచగొండితనం చిన్నయాలుకూడ సీనియర్ ఉద్యోగులచేత నివారణ చేయిస్తాం. కడపజిల్లాలో కలెక్టరుకు కూడా దోపిడితో సంబంధం వుందని శ్రీ రత్నసభాపతి చేసిన ఆరోపణ అత్యంతహేయమైనది. గౌరవ సభ్యుడు సమ్మతిస్తే రికార్డులోకు సభ్యుడి ని ఆయనవంట పంపిస్తాను. జిల్లాచిరాణకు లీడ్పడుమని కోరుతున్నాను.

పరిపాలన లోపాలు

పరిపాలనలో కొన్ని లోపాలు లేక

(2 వ పేజీ చూడుడు)

కాశ్మీర్‌పై కరాచీలో సమితి కార్యదర్శి చర్చలు

కరాచీ, మార్చి 3: సమితి కార్యదర్శి శ్రీ డాగ్ హామర్ షెల్డ్ నేడు ఇక్కడ పాకిస్తాన్ పెద్దలతో మంతనాలు మొదలుపెట్టారు. ఈ సమాలోచనలలో కాశ్మీర్ వ్యవహారంకూడా చర్చకు వచ్చింది.

నేడు శ్రీ హామర్ షెల్డ్ పాకిస్తాన్ పునరావాసమంత్రి శ్రీ ఆజంఖాన్‌తో ఒక గంటసేపు మాట్లాడారు. రేపు విదేశాంగమంత్రి శ్రీ మన్సూర్ ఖాదర్‌తో మాట్లాడుతారు. రేపుగూడా ఈ కాశ్మీర్ సమస్య చర్చకు రావచ్చునని తెలుస్తోంది.

ఆగ్నేయ ఆసియా దేశాలలోను, రష్యాలోను పర్యటించే నిమిత్తం సమితి కార్యదర్శి బయలుదేరారు. మొదట పాకిస్తాన్‌లో దిగారు. రాత్రి పాక్ అధ్యక్షుడు ఈయనకు విందుచేశారు. శ్రీ హామర్ షెల్డ్ పాక్ అధ్యక్షుణ్ణి కలుసుకొని, ఆయనతో కొంచెంసేపు గడిపివచ్చారు.

పాకిస్తాన్‌లోవుండగా సమితి కార్యదర్శి, పాకిస్తాన్ ఇతర మంత్రులతో గూడా మాట్లాడుతారు.

కాశ్మీర్‌పై అజ్ఞాతవిమానాలు

లోక్‌సభలో ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 3: ఈ మధ్య కాశ్మీర్ పై ఎగిరిన విమానాలనుగురించి సమితి పరిశీలకుల దగ్గరినుంచి సమాధానం వచ్చిందని, భారతప్రభుత్వం ఫిర్యాదులో వున్నట్లు, ఆ విమానాలు అట్లా ఎగిరినమాట నిజమేనని వాణిజ్య నౌకాయాన శాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడులోక్ సభలో ప్రకటించారు.

ఈ విమానాలు 1958 నవంబరు 21న కాశ్మీర్ పరిహద్దులను అతిక్రమించాయి. అయితే అవి ఎవరివిమానాలో మాత్రం తేలలేదు. సమితి పరిశీలకులు గూడా ఆ విషయాన్ని తేల్చలేకపోయారు.

సమితి పరిశీలకులు ఈ విషయాన్ని ఒప్పుకున్నారు గనుక, ఇప్పుడు పాకిస్తాన్‌కు హెచ్చరికలు పంపిస్తారా అని అడిగగా అటువంటిపని చెయ్యాలని భారత ప్రభుత్వానికి లేదని శ్రీమతి మీనన్ తెలియజేశారు. "సమితి పరిశీలకులు ఇరుదేశాలను తమ హద్దుల్లోవుండవలసిందని, అట్లా అని తమతమ వైమానికులను కోరవలసిందని కోరారు. అప్పుడు ఇటువంటి వ్యతిక్రమణలు జరగడం వుండవనికూడా చెప్పారు" అని ఆమె తెలియజేశారు.

అప్పుడు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ కల్పించుకొని ఇల్లా అన్నారు: "విమానాలు 80 వేలఅడుగులఎత్తున, 6,7 వందలమైళ్ళ వేగంతో పోతున్నప్పుడు ఇది పరిహద్దు; ఇది కాదు అని తెలుసుకోవడమే కష్టం. అంతే ఎత్తునుంచి ఈ పరిహద్దులేమో కన్పించవు కన్పించినా ఒక్క నిమిషంలో అవి కొన్ని వందల మైళ్ళు తిప్పుకుంటాయి. సహజంగా ఇటువంటి తప్పులు జరుగుతూనే వుంటాయి. మన విమానాలుగూడా ఇల్లాదారితప్పుతున్నట్లు ఫిర్యాదులు లేకపోలేదు. అందువల్ల చే సమితి పరిశీలకులు రెండు రాజ్యాలను ఈ పరిహద్దులకు కొంచెం దూరంగా మసలుకుంటూ వుండటం మంచిదని కోరారు."

న్యాసాలాండ్‌లో కల్లోలం: 26 మంది ఆఫ్రికన్ల కాల్చివేత

దేశమంతటా అవాంతరస్థితి

బ్లాంటైర్ (న్యాసాలాండ్), మార్చి 3: ఈరోజు న్యాసాలాండ్ అంతటా సంఘర్షణలు జరిగాయి. పోలీసులు కాల్పులు కాల్పారు. 26 మంది ఆఫ్రికనులు మరణించారు. పాలాయుడి గాయపడ్డారు.

నేటి ఉదయమే న్యాసాలాండ్‌లో అశాంతిపరిస్థితి ఏర్పడినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్‌ను నిషేధించి దాని నాయకులు 149 మందిని అరెస్టు చేశారు. వారిలో కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ హేస్టింగ్స్ బండా సహా కనీసం 50 మందిని జైలు నుంచి ఎక్కడికో తరలించివేశారు.

కృష్చేవ్ సూచించిన నిరాక్రమణసంధి

కొన్ని ముఖ్యాంశాలు

మాస్కో, మార్చి 3: బ్రిటన్‌తో నిరాక్రమణ సంధి చేసుకుంటామంటూ, రష్యా ప్రధాని శ్రీ క్రుష్చేవ్ చేసిన ప్రతిపాదనలలో ఒకటి జనీవాలో ఇంకో సారి మీద మండయాత్ర చేస్తామంటే, దాన్ని బలపరచరాదని, ఈ సంధి కాగుండనుకుంటే అమెరికా గూడా ఇంకో చేరవచ్చునని రెండు ముఖ్య ప్రతిపాదనలు వున్నాయి.

ఈ నిరాక్రమణ సంధి మూడాయి దాకు చేయటాన్ బార్లా సంధ్ర ప్రకటించింది. ఇందులో 6 అధికరణాలు వున్నాయి. దాన్ని రష్యా విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికో బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్‌కు అందజేశారు.

ఈ సంధి కాలం 20 సంవత్సరాలుగా ఇందులో పేర్కొనబడి వుంది. ఇందులో చేరే వారాల్లు తమ దేశాలలో విదేశీ స్థావరాలను అంగీకరించరాదని, వున్న వాటిని రద్దు చేస్తామని ఒప్పుకోవాలి. ఒకరు మీద ఒకడాడి చేస్తామన్నా దెదిరింపులు వుండకూడదు తగాదాలను అన్నింటిని శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలి.

ఈ సంధిలో చేరదేశాలు అన్ని దేశాలతో సహవాసంతో వుంటామని మాట ఇవ్వాలి. వుండాలి. అంతేగాక అంతర్జాతీయ వ్యవహారాలలో సమితి ధర్మ ప్రణాళికప్రకారంనడుచుకుంటూ వుండాలి.

హిందీ ఉపాధ్యాయ శిక్షణాలయాలు

కేంద్రప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 3: హిందీయేతర ప్రాంతాలలో హిందీ ఉపాధ్యాయ శిక్షణాలయాలను (ట్రేయినింగు కాలేజీలను) ఏర్పాటుచేయటానికి రాష్ట్ర ప్రభుత్వాలకు నూటికి నూరు పాళ్ళు గ్రాంట్లు ఇచ్చేందుకు కేంద్రప్రభుత్వం నిశ్చయించిందని విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి చెప్పారు. ఈ ఏడాది జూలైనాటికి ఒక్కొక్క ప్రాంతంలో కనీసం ఒక్కొక్క శిక్షణాలయమైనా ఏర్పడగలదని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

హిందీ శిక్షణసమితి 12 వ సమావేశం నేడు జరిగింది. ఈ సమితికి డాక్టర్ శ్రీ మాలి అధ్యక్షుడు. సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇట్లా అన్నారు: అగ్రాలోని అఖిలభారతీయ హిందీ మహావిద్యాలయాన్ని, హైదరాబాదులోని 'ఇంగ్లీషు ఇన్‌స్టిట్యూట్' మాదిరిగా పునర్వ్యవస్థీకరించటానికి ప్రభుత్వం నిశ్చయించింది. దానిని ఇనమీదట కేంద్రీయ శిక్షణ మహావిద్యాలయం అని పిలుస్తాం. అక్కడ హిందీ ఉపాధ్యాయ శిక్షణ ఇవ్వటంతోబాటు పరిశోధనలుకూడా జరుగుతాయి.

ఖనిజాలకు బదులు 4½ లక్షలటన్నుల గోధుమ

అమెరికా, భారతదేశాలమధ్య ప్రథమ వస్తు పరివర్తన వప్పందం

వాషింగ్టన్, మార్చి 3: అమెరికా, భారతదేశాలు పరస్పరంకున్న ప్రథమ వస్తుపరివర్తనల సమాధానంమీద నేడు సంతకాలు జరిగాయి.

దీనినిపురస్కరించుకొని భారతదేశం అమెరికాకు కొన్ని ముఖ్యమైన కీలక ఖనిజాలను ఇస్తుంది. అమెరికా ఆహార ధాన్యాలు మొదలైన వ్యావసాయిక సామగ్రిని ఇస్తుంది.

ఈ ఒప్పందం విలువ 81500000 డాలర్లు, అమెరికా 4 లక్షల 50 వేల టన్నుల గోధుమలను ఇతర ఆహార ధాన్యాలను భారతదేశానికి సరఫరా చేస్తుంది.

భారతదేశం అమెరికాకు మాంగనీసు, ఫెర్రో-మాంగనీసు, ఇంకా ఇతర ముఖ్యఖనిజాలు సరఫరాచేస్తుంది.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి పదవి

ఒక స్త్రీనికూడా నియమించే సూచన

హైదరాబాదు, మార్చి 3: కాంగ్రెసు కార్యదర్శి శ్రీ నాథక అఖిలభారతసభలో కాంగ్రెసు పమ్యుగాంధ్ర సత్కారం చేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి పదవులలో ఒకటి మహిళకు ఇవ్వాలని శ్రీ మతి లక్ష్మీకాంతమ్మ శ్రీమతి కాంతాబాయి గట్టిగా వాదించారని తెలిసింది. దానికి శ్రీ పీతలదత్తరెడ్డి తప్పకుండా అలాగే నియమించమని హామీనిచ్చారు.

చంద్రమండలానికి అమెరికా రాకెట్

సారక్షత్యలో చేరే అవకాశం

కేప్ కెనావరాల్, మార్చి 3: చంద్రమండలానికి అమెరికావారు పంపిన రాకెట్, పూర్వం ఏ అమెరికన్ రాకెట్టు పోనంతటిదూరం పోయింది.

రాత్రి 8.30 గంటలకు ఇది భూమికి 84800 మైళ్ళ దూరంలో వుంది.

అందువల్ల ఇప్పుడు రాకెట్ చంద్రుడికి 85 వేల మైళ్లు క్రందుగా ప్రయాణంచేస్తూపోయి సూర్యమండలంలో ప్రవేశిస్తుందని శాస్త్రజ్ఞులు అనుకుంటున్నారు.

చంద్రుడికి సమీపంగా పోతుందన్న ఆశలు పోయినట్లే.

గంటల పంచాంగం

విలంబనామ సం॥ మాఘ బ॥ ఏకాదశి 1959 మార్చి 5 గురువారం సూ॥ ఏకాదశి 15-47 ఉ॥ సూర్యా 4.46 సర్యం 12.47 ల 14.23 కు.
బ॥ ద్వాదశి మార్చి 6 శుక్రవారం సూ॥ ద్వాదశి 15-16 శ్రవణం రా॥ 8 సర్యం 8.49 ల 10-27 కు.

ఆంధ్రపత్రిక
ఒదులేయని యుద్యమించిన
పరపర యుద్యమము తన మనంబున కగు బా
ధ్యతకు నది సేయుమనిన
పరాయణము పరమదక్షపథముం జెల్లన్
(మహాభారతము)

విలంబనామ సం॥ మాఘ బ॥ ఏకాదశి
గురువారం

మాక్మిలన్ రష్యాయాత్ర

బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ సోవియెట్ రష్యాలో సాగించిన పదిరోజుల పర్యటన మొన్న మంగళవారంతో సమాప్తమైంది. మాస్కోకు ప్రయాణమై వెళ్లేముందు బ్రిటిష్ ప్రధాని కేవలం యాత్రార్థమే అక్కడికి వెళ్లుతున్నట్లు ప్రకటించి నప్పటికీ, సోవియెట్ ప్రధాని క్రుశ్చేవ్‌తో ఉభయరాజ్యాలకు సంబంధించిన ప్రధాన సమస్యలపై ముచ్చటించక తప్పలేదు. అయితే ఈ ఇష్టాగోష్ఠి సమావేశాల ధోరణిలో గాని, సమస్యలను పరిష్కరించుకోవాలనే ఆశాంతితో రాయబారాల ధోరణిలో గాని సాగలేదని ఉభయరాజ్యాల ప్రధానులు [illegible] ప్రకటన [illegible] ఉంది. జర్మనీ, బెర్లిన్ సమస్యలపై ఒకరి అభిప్రాయాలు ఒకరు క్షుణ్ణంగా అవగాహన చేసుకునేందుకైనా వారి గోష్ఠి సహాయపడినందుకు హర్షించ వలసిందే.

ప్రపంచ శాంతిసాధన కార్యక్రమంలో నేటి జర్మనీ, బెర్లిన్ సమస్యలు కీలక స్థానం ఆక్రమిస్తున్నవనే విషయం మరచి పోకూడదు. పాశ్చాత్యులైన మంత్రులతో వీటి పరిష్కారం అవసరమని సోవియెట్ బ్రిటిష్ ప్రధానులు తమ సంయుక్త ప్రకటనలో అంగీకరించారు. తమ సంభాషణలద్వారా సాధించగలిగిన పరస్పరసుహృద్భావం ముందు ముందు ఈ సమస్యల పరిష్కారానికి సాగే విదేశాంగ మంత్రుల చర్చలలో సహాయపడగలదని కూడా ప్రధానులు ఉభయులు ఆశించారు. ఆవిధంగా ఆశించడంలో తప్పేమీ లేదు. అయితే ప్రస్తుత పరిస్థితులలో ఈ ఆశయం ఎంతవరకు ఫలిస్తుందన్నదే పెద్దసందేహం.

సోవియెట్ నాయకులు తమ రాజధానిలో జర్మనీ, బెర్లిన్ సమస్యలపై అనవసర ఆవేశం వర్షిస్తున్నారు. మేనెల 27 వ తేదీలో పుగా ఈ సమస్యలు తేలితే తేలినట్లు లేనిపక్షంలో తూర్పు జర్మనీతో తాము ప్రత్యేక శాంతి సంధి చేసుకోబోతున్నామనీ, తమ అధీనంలో వున్న బెర్లిన్ నగర భాగాన్ని తూర్పుజర్మనీ అధీనం చేయబోతున్నామనీ హెచ్చరిక చేస్తున్నారు. ఈ హెచ్చరిక అతి ప్రమాదభరితమైనదని చెప్పవలసివస్తున్నది. ఆ వేశం వల్ల అసలు సమస్యలు పరిష్కారం కానుసరికదా, లేనిపోని కొత్త అశాంతి కూడా ఏర్పడవచ్చు; అప్పుడు పరిష్కార ప్రయత్నానికే అవకాశం వుండకపోవచ్చు. జర్మనీ సమస్యకు సంబంధించి నంతవరకు అతి ప్రధానమైన విషయం దాని ఏకీకరణ. పరస్పర విరుద్ధ దృక్పథాలుగల రెండు రాజ్యకూటాల మధ్య చీలిపోయిన జర్మనీ ఏకీకరణ సాధించ కలిగితే, తర్వాత దానితో చేసుకోవలసిన శాంతిసంధి విషయం ఆలోచించవచ్చు. పశ్చిమరాజ్యాలు కోరుతున్నదే అది; రష్యా ప్రతిపాదనలు అమలుజరిగితే జర్మనీ విభజన యథాప్రకారం నిలచిపోయే ప్రమాదం వున్నది.

ఆవేశంతో, పరస్పర అవిశ్వాసంతో ప్రవర్తించినంత కాలం ఏ సమస్యకూ పరిష్కారం దొరకదు. ఉభయపక్షాలవారూ ఈ రెండు అవలక్షణాలను కట్టిపెట్టి చిత్తశుద్ధి ప్రదర్శించిన నాడు జర్మనీ సమస్యేగాక, అనేక ఇతర సమస్యలు కూడా సుళువుగా పరిష్కారమవుతాయి. ఆ చిత్తశుద్ధి అగ్రరాజ్యాలలో లోపించినంతకాలం ప్రపంచ సమస్యల గతి ఇంతే.

భారత పాశ్చాత్య సంగీతం మేళవింపు

లిటిల్ ఆర్కెస్ట్రాచే 'మద్రాసు సింఫనీ' ఆలాపన

మద్రాసు, మార్చి 4:—కామన్ వెల్త్‌కు సహకారాన్ని న్యూయార్క్ లిటిల్ ఆర్కెస్ట్రా గతరాత్రి మద్రాసు తేఆంపేట కాంగ్రెసు మైదానములోని అరుబయలు థియేటర్ లో తొలి కచేరీ జరిపింది. 2000 కు పైగా ఉన్న ప్రేక్షకులు ఈ 45 మంది సభ్యుల సంగీత బృందంవారి స్వరవాద్య నైపుణ్యాన్ని ఎంతో మెచ్చుకున్నారు.

"మద్రాసు సింఫనీ"ని ప్రపంచంలో కి తొలిసారిగా కచేరీ జరపటం గత రాత్రి వీరి కార్యక్రమంలోని విశేషాంశం. కాలిఫోర్నియా వాసి, 63 సంవత్సరాల సుప్రసిద్ధ వాగ్గేయకారుడు డాక్టర్ హెన్రీకోవల్ రచించిన ఈ పంచాభిషయ స్వర సమ్మేళనాన్ని కామన్ వెల్త్ నిర్వాహకులు లిటిల్ ఆర్కెస్ట్రా [illegible] ఆధ్యక్షతగా ఆలాపించింది. ఈ సింఫనీ రచనమీద కర్ణాటక సంగీత ప్రభావం ఉన్నదిన్న సంగతి విదితమే. ఈ కచేరీలో మామూలుగా ఆ ఆర్కెస్ట్రాలో వుండే వాద్య పరికరాలుగాక భారతీయ వాద్యాలు తబల, జలతరంగిణి కూడా చేర్చారు. శ్రీ ఎన్. ఎ. మూర్తి (తబల), ఇ. ఎం. రామకృష్ణన్ (జలతరంగిణి) విరిచిన ఈ సింఫనీ భారతీయ సంగీత భావాన్ని వ్యక్తపరచటంలో ఎంతో దోహదం చేశారు.

అమెరికా రాయబారి బంకర్ తరపున ఈ ఉత్సవానికి హాజరైన రాయబార కార్యాలయ మినిస్టర్-కౌన్సిలర్ విల్ట్రెస్ జి. బ్రాన్ ఈ కచేరీ సందర్భములో ప్రసంగిస్తూ భారతీయ, పాశ్చాత్య సంగీతాలను ఉభయతారకమైనవిగా మేళవించటానికి ఈ కృతిల్పనలో ప్రయత్నం జరిగిందన్నారు. "భారతదేశం పట్ల ప్రేమ, ప్రకేంపా కళాశాలతో జరిగిన ప్రయత్నమిది" అన్నారాయన. ఇటువంటి సాంస్కృతిక కార్యకలాపాలు ఇరుదేశాలమధ్య సద్భావాన్ని ఇంకా పెంపొందించగల వన్నారు శ్రీ బ్రాన్.

భారతీయ సంగీతాన్ని పాశ్చాత్య శ్రోతలకు వినిపించటానికి 'మద్రాస్ సింఫనీ' కృతితో చక్కని పాంథి ప్రస్తావన జరిగిందని లిటిల్ ఆర్కెస్ట్రా సొసైటీ నిర్వాహకుడు కామన్ షెర్మన్ అన్నారు.

ఈ కచేరీ జరిపిస్తున్న మద్రాసు సంగీత అకాడెమీ గౌరవకార్యదర్శి డాక్టర్ వి. రాఘవన్, అమెరికా సమాచారశాఖ (ప్రజా వ్యవహారాల ఉద్యోగి శ్రీ జాన్ విగిన్ కూడా ఈశ్వర సమ్మేళనాన్ని మరింత ప్రసంగించారు. మద్రాసుగవర్నర్ శ్రీ విష్ణు రాంపేధి ప్రధాన శ్రోతగా హాజరైనారు.

కార్యక్రమం మొదట్లో విరచితి "సింఫనీయా కాన్సర్టెంటా"తో ప్రారంభిమైంది. ఈ స్వరాన్ని వాయించటంలో ఈ బృందం అత్యంత ప్రతిభ చూపారు.

దానితరువాతి మెండల్సన్ సింఫనీ (దీనినే 'ఇటాలియన్ సింఫనీ' అంటారు) వాయించారు. ఆ తరువాతి (ఫాన్జబోఫ్ హెడన్ 102 వ సింఫనీనిబిప్లాట్ మైనర్ లో వాయించి శ్రోతలను ఆనందించారు.

శ్రీశైలంలో ఉచిత వైద్యశాలకు సహాయం

విజయవాడ, మార్చి 2: శివరాత్రి ఉత్సవం సందర్భంలో యాత్రికుల సౌకర్యానికి శ్రీశైలంలో ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి అధ్వర్యాన ఏర్పాటుకానున్న ఉచిత వైద్యశాలకు మంగులను విరాళంగా పంపించవలసినదిగా రాష్ట్రంలోని ఆయుర్వేద మండలులను తియారుచేసే సంస్థలకు మండలి (ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రకాశం దండ్రు తిరిపతి విజ్ఞప్తి చేస్తున్నారు.

కృష్చేవ్ మాక్మిలన్ సమష్టి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

శాలు జరిపించడానికి బ్రిటిష్ ప్రధాని ఒప్పుకున్నారు. రష్యా కూడా సరే నంది.

ప్రపంచంలో వివిధ దేశాలమధ్య ఏర్పడే తగాదాలను మంతనాలద్వారా గాని, సైనిక బలంద్వారా పరిష్కారం చేసుకోరాదని కూడా విరు అనుకున్నారు."

మంతనాల ద్వారా సమస్యల పరిష్కారం

ఆతర్వాత శ్రీ మాక్మిలన్ పత్రికా విలేఖరులతో గోష్ఠి చేశారు. దాదాపు 200 మంది దాకా విలేఖరులు ఈ గోష్ఠికి వచ్చారు. ఈ సందర్భంలో బ్రిటిష్ ప్రధాని ఈలా అన్నారు: "బ్రిటన్ మధ్యా, రష్యామధ్యా, సంబంధాలు బాగుపడ్డానికి, అభివృద్ధి చెందడానికి నేను మూడు సూత్రాలతో ఒక ప్రతిపాదన చేశాను. ఆ మూడు సూత్రాలు ఇవి: (1) తిగాదాలఅంటూ వచ్చినప్పుడు ఈ రెండుదేశాలు, పవిత్ర ధర్మ ప్రణాళిక చెప్పినట్లు తు. తు. తిప్పకుండా పడుచుకుంటూ లేబ్బుకుంటూ వుండాలి. (2) ఏ ప్రభుత్వమూ తానై, ఇంకో జోక్యాన్ని హక్కులను, భాగ్యతను, ముఖ్యమైన అధికారాలను భంగపరచకూడదు. (3) ఈ పద్ధతులకు ఒప్పుకొని, అన్ని తగాదాలను శాంతియుతమైన మంతనాలద్వారా పరిష్కారం చేసుకోవాలిగాని, సైనిక బలాన్ని ప్రయోగించడానికి వూనుకోరాదు.

ఈ సూత్రాలకు రష్యా ఆమోదిస్తే, అప్పుడు నేను రష్యా సూచిస్తున్న నిరాక్రమణ సంధిని బలపరుస్తాను.

"ఇప్పుడు ఇక్కడ జరిపిన సమావేశములలో అనేక సమస్యలు వచ్చాయి. అని ఏమిటో నేను బయటపెట్టను. బయటపెడితే, వాటి సుహృత్వమే నాశనమైపోతుంది. నా మిత్రులతో వాటివిషయాన్ని చర్చిస్తాను.

"ఐరోపాలోని ప్రాక్పశ్చిమ రాజ్యాలను విడదీస్తున్న తగాదాలు ఎన్నో వున్నాయి. వాటినిపరిష్కరించుకోవలసి వుంది.

"రష్యాలో నేను జరిపిన సమావేశములలో ఎంతమాత్రం వృథాసమావేశములు కావు. ఇందువల్ల ఒక రీతి ఒకరంగా అర్థంచేసుకోగల్గాము. నేను ఇక్కడ ఒప్పందాలు కుదుర్చుకోడానికిరాలేదు. ముందు ముందు జరగవలసివున్న సమావేశములకు పునాదులు వేయడానికి వచ్చాను."

రష్యా బ్రిటన్‌ల మైత్రి క్రుశ్చేవ్ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

"మన మంత్రి ఏదో పెద్దస్థానాలలో వున్నాము కుక, మన బాధ్యతలు గూడా అధికంగా వున్నాయి. అందువల్లనే యుద్ధం అంటూ ఇంకోసారి రాకుండా మనం అందరం కలిసి ప్రయత్నం చేయవలసివుంది. ప్రజలు మనల్ని నమ్మారు. ఆ నమ్మకాన్ని మనం వమ్ము చెయ్యకూడదు."

మాక్మిలన్ జవాబు

బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ మాక్మిలన్ ఇల్లా సమాధానం ఇచ్చారు: "ప్రపంచంలో ప్రజలంతా శాంతిని కోరుతున్నారు ఇందుకు ఒకరంటే ఒకరికి వున్న అనుమానాలు, భయాలు అడ్డం వస్తున్నాయి. అందువల్ల కొన్ని కొన్ని పొరపాట్లుగూడా జరుగుతున్నాయి. నిర్మాణాత్మకంగా మాట్లాడేవాళ్లను చూస్తే, మీకు సంతోషం అని నిన్న అన్నారు. అందుకోసం నేను వచ్చాను. మా అభిప్రాయాలు ఏమిటో నిర్మాణాత్మకంగా చెప్పడానికి వచ్చాను. అంతేకాదు. నిజమైనవి గూడా వచ్చాను.

ఇట్లా మాట్లాడుకునేటప్పుడు, మనలోవున్న విభేదాలు, మధ్యే, మధ్యే తిరిగిరం అవుతున్నట్లు కన్పించవచ్చు. ఇప్పుడు నేను మిమ్మల్ని బాగా అర్థం చేసుకొని, మా దేశం పోతున్నాను మీ అందరికీ ధన్యవాదాలు.

లండన్‌కు మాక్మిలన్ రాక

త్వరలో వాషింగ్టన్-బాన్ పారిస్‌లకు ప్రయాణం

లండన్, మార్చి 3: మా స్కోలో మంతనాలు ముగించుకొని బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ లండన్‌కు వచ్చేశారు.

ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ముందు పారిస్‌కు బాన్‌కువెళ్లి, ఆతర్వాత వాషింగ్టన్‌కు పోతానని ఆయన తెలియజేశారు.

వచ్చేవారంలో మాక్మిలన్ పారిస్‌కు, బాన్‌కు వెళ్లి, అక్కడి పెద్దలతో తన మాస్కో మంతనాలను గురించి చర్చిస్తారు.

వాషింగ్టన్‌కు ఎప్పుడు పోయేదీ మాత్రం ఆయన చెప్పలేదు.

బాపట్ల, ఫిబ్రవరి 28: శ్రీరామకృష్ణ పరమహంస జయంతి ఉత్సవాలు మార్చి 11 నుంచి 15 దాకా బాపట్లలో జరుగుతాయి.

వివిధ రవాణా సాధనాల సమన్వయం

ప్రణాళిక రచనా సంఘం, రైల్వే, రవాణా శాఖల పరిశీలన

లోక్‌సభలో రైల్వేల మంత్రి ప్రకటన: రైల్వే బడ్జెట్‌పై చర్చకు జవాబు

న్యూఢిల్లీ, మార్చి 3: దేశంలో వివిధ రవాణా సాధనాలమధ్య పరస్పరం పోటీలేకుండా, అన్నింటిని సమన్వయం చేసి, వినియోగించే విషయాన్ని ప్రణాళిక రచనాసంఘమూ, రవాణా, రైల్వేశాఖలూ పరిశీలిస్తున్నవనీ, ఇందువల్ల ఈ సమస్య సంతృప్తికరంగా పరిష్కారం కాగలదని ఆశిస్తున్నామనీ రైల్వేలమంత్రి శ్రీ జగ్‌జీవన్ రాం నేడు లోక్‌సభలో తెలియజేశారు.

రైల్వేల నిర్వహణఖర్చు ఒక పరిమితిని దాటిపోకుండా చేసే ప్రయత్నంలో రైల్వే ఉద్యోగులలో ఒక్కరినైనా తీసివేయటం జరగదనికూడా ఆయన చెప్పారు.

రైల్వేల ఆయవ్యయ అంచనాలపై శాలుగురోజులపాటు జరిగిన చర్చకు మంత్రి ఇవ్వాళ జవాబుచెప్పారు. ఈ అంచనాలను సభముందు వుంచిన తర్వాత ప్రభుత్వం పునర్విమర్శనుంచి ధర్మసాగరానికి రైలుమార్గం వేసేటందుకు బలపడిన తొలిచర్యలు ప్రారంభించాలని నిర్ణయించిందని మంత్రి చెప్పారు. ఈ మార్గంవల్ల మిగతాప్రదేశానికి త్రిపురాణి పరాపరి రైలుసంబంధం ఏర్పడుతుందన్నారు. దివా, దభిగాంలమధ్య రైలుమార్గం వేసేటందుకుకూడా తొలిచర్యలు ప్రారంభ మవుతాయని ఆయన అన్నారు.

దక్షిణాదిని హుబ్లీనుంచి మంగళూరుకు రైలుమార్గం వేసే సంగతి ఇంకా ఆలోచనలో వున్నదనీ, పార్లమెంటు ప్రస్తుతసమావేశం ముగిసేలోగా నిర్ణయం వెల్లడించగల మనుకొంటున్నామనికూడా మంత్రి అన్నారు. వివిధ ప్రాంతాలవారు కోరిన రైలుమార్గాలు గురించి మూడవ ప్రణాళికను సిద్ధంచేసేటప్పుడు ప్రణాళిక రచనా సంఘంతో సంప్రదిస్తామన్నారు. రైలుమార్గాన రవాణాలాభం పరుపులు శీఘ్రంగా గమ్యస్థానం చేరేటట్లుచేసే విషయాన్ని శ్రద్ధగా పరిశీలిస్తున్నామన్నారు.

ఉద్యోగుల సంఘాలు

రైల్వే ఉద్యోగులకు ప్రతినిధుల మంటున్న రెండుసంఘాలమధ్య ఐకమత్యం సాధించటానికి తాను చేసిన యత్నం ఫలించలేదని అంటూ, అయినా తాను విస్మృతం చెందటంలేదనీ, అన్ని వైపులవారూ తలచుకొంటే ఐకమత్యం ఏర్పడటం అసాధ్యంకాదని ఇంకా తాను ఆశిస్తున్నారనీ మంత్రి అన్నారు.

రెండు సంఘాలూకూడా స్టేషన్ మాస్టర్ల సంఘం, టిక్కెట్ కలెక్టర్ల సంఘం మొదలైన కొన్ని సంఘాలను ఏర్పాటు చేస్తున్నాయనీ, అది కార్మిక సంఘ ఉద్యమానికే చేటు కలిగించే ధోరణి అనీ, ఇటువంటి ధోరణిని ప్రోత్సహించరాదని రెండుసంఘాలూ కూడా తాము వ్రాశారనీ మంత్రి అన్నారు.

అఖిలభారత రైల్వే ఉద్యోగుల ఫెడరేషనుకు లాంఛనంగా పరిగణన ఇచ్చే విషయాన్ని తమ కు వదిలిపెట్టవలసిందని ఆయన సభ్యులను కోరారు. తాము కొన్ని విషయాలు ఆలోచిస్తున్నారనీ, అవి సరిచేసే రైల్వే ఉద్యోగులకు మేలు కలుగుతుందని అవి కూడా ఆయన అన్నారు. తాము ఆలోచిస్తున్న దేమిటో వారు చెప్పలేదు.

ఖర్చుపద్దులపై చర్చ

అవంతిరం సభి జరిగే సంవత్సరం రైల్వేలు చేసే ఖర్చుల తాలూకు పద్దులపై చర్చ ప్రారంభించింది.

మొదట రైల్వేబోర్డుకు సంబంధించిన పద్దును ఎత్తుకున్నది. ఈ పద్దు క్రింద 86,54,000/లు ఖర్చు అంచనా వేశారు.

చర్చలో శ్రీ ఎస్. ఎం. బానర్జీ జనతా ఎక్స్‌ప్రెస్ బండ్లలోని పడక పెట్టెలలో పడక లేచిలు ఒకదాని పై ఒకటిగా రాంజే వుంచేటట్లు చేయాలన్నారు. శేఠ్ గోవిందదాస్ మధ్యప్రదేశ్‌లో రైలు సౌకర్యం చాలా తక్కువగా వున్నదన్నారు.

శ్రీ కె. టి. కె. తంగమణి మద్రాస్ నుంచి రవాణా అయే అగ్గిపెట్టెలకు రవాణా చార్జీలో తగ్గించాలన్నారు. రైల్వే ఉద్యోగులకే కాక, రైల్వే ఫలహార శాలలోని ఉద్యోగులకు కూడా గృహవసతి కల్పించాలన్నారు. ఉద్యోగులకు ఏ సంఘం ప్రాతినిధ్యం వహిస్తుందో బాలట్ ద్వారా తేల్చి, దానికి గుర్తింపు ఇవ్వాలని సూచించారు. శ్రీ సి. ఆర్. బసప్ప కాకి ఇనుము రవాణా చేయటానికి వాసన్-మంగళూరు రైలు మార్గాన్ని త్వరగా వేయించటం అవసరమనీ, మద్రాస్ లెంగళూరులు ముఖ్య జనతా బండ్లు నడపాలనీ అన్నారు. శ్రీ వి. ఈ దురన్ మలబార్ ప్రాంతానికి రైలు మార్గాలను విస్తరించేయాలనీ, పాలఘాట్ కాలికట్ స్టేషన్లను పునర్నిర్మించాలనీ, కేరళనుంచి బొంబాయి వెళ్ళే రైలుబండ్లలో మూడవ తరగతి పెట్టెలు ఎక్కువ వుండేటట్లు చూడాలనీ అన్నారు.

శ్రీ ఎస్. నంజప్పన్ నీలగిరినుంచి ఉత్తరానికి ఉల్లిగడ్డల రవాణాకు ఎక్కువ వాగన్లు సరఫరా చేయాలనీ, మెట్టుపాలయం స్టేషన్ను పునర్నిర్మించాలనీ, గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ వేగం హెచ్చించాలనీ అన్నారు.

కాంగ్రెసు బలం 200

నేషనలిస్టుపార్టీ, వామిలాల వర్గాలకు పరిగణన రద్దు

హైదరాబాదు, మార్చి 4: కాంగ్రెసు పక్షంలో చేరడానికి నిశ్చయించుకున్నట్లు శ్రీ ఆర్. వి. రామకృష్ణ రావుతో సహా కొందరు నేషనలిస్టు పార్టీ సభ్యులు, మంత్రివర్గం నుంచి ఎన్నికయిన స్వతంత్ర సభ్యుడు శ్రీ బాబప్ప తమకు తెలియజేశారని సభాపతి శ్రీ కాళోజీ రావు నేడు శాసనసభలో ప్రకటించారు. దీనితో కాంగ్రెసు సభ్యులసంఖ్య 200 వరకు పెరిగింది.

శ్రీ బాబప్ప నిష్క్రమణతో శ్రీ బాలాజీ గోపాలకృష్ణయ్య నాయకత్వం క్రిందవున్న స్వతంత్రవర్గం సంఖ్య పదుకు తగ్గిపోవడంతో ఆ వర్గానికి గుర్తింపు ఇవ్వమని సభాపతి స్పష్టం చేశారు. నేషనలిస్టు పార్టీలో నాయకునితో అధికసంఖ్యాకులు కాంగ్రెసులో చేరిపోతున్నందున, ఇక ఆపార్టీకి పరిగణన వుండబోదన్నారు. క్రొత్తగా చేరిన వారికి ప్రభుత్వస్థానాలలో కేటాయిస్తామన్నారు. ప్రజాపార్టీకి ఎన్నికల సంఘం గుర్తింపు ఇచ్చివున్నందున దానికి ప్రత్యేకవర్గంగా గుర్తింపు వుంటుందన్నారు.

ఇప్పుడు చేరబోతున్న నేషనలిస్టుపార్టీ సభ్యులు: శ్రీయుతులు ఆర్. వి. రామకృష్ణరాజు, రామిరెడ్డి, లక్ష్మీనాయుడు టి. పాపారావు, రంగనాథ ముదులియారు, చూడామణి దేవి రాజా. పి. యస్. అప్పారావు, ఈప్పాలో ఇక ఐదుగురుస్వతంత్రులే మిగిలివున్నారు.

బొంబాయి, మార్చి 3: కేంద్రప్రభుత్వపు మాజీమంత్రి శ్రీ ఖండూభాయ్ దేశాయ్, బొంబాయి శాసనసభ నియోజక వర్గంనుంచి రాజ్యసభకు పోటీ లేకుండా ఎన్నికైనారు.

ప్రతిపక్షాలపై ముఖ్యమంత్రి విమర్శ

(1వ పేజీ తరువాయి)

పోలీసు. కాని ఎంతోకాలం నుంచి పరీక్షకు నిల్చినయంత్రాంగాన్ని నిర్మూలించడం ఒక రాటితో జరిగేదికాదు. అయినా పనులుకొనడంలో జాగుఎందుకు అవుతున్నదీ పరిశీలింపజేస్తాను. ప్రభుత్వ సమాచారశాఖ పునర్నిర్మాణంకోసం నేనిచ్చిన సంఘం నివేదిక ప్రభుత్వానికి అందింది. జరుగుతున్న అభివృద్ధి ప్రచారం ఇంకా చక్కగా జరగడానికి తరుచర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

హరిజన అభ్యర్థులను గిరిజన అభ్యర్థులను ఉద్యోగాలలో నియమించే విషయంలో వారికి ఎల్లాంటి అనుకూలాలు కలుగకుండా ఉండేందుకని రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్‌లో ఒక హరిజన సభ్యుని నియమిస్తున్నాం. ఆయన ఏప్రిల్ 1 నుంచి పదవి స్వీకరిస్తారు. ఏ రాష్ట్ర సర్వీసు కమిషన్‌లో ఇంతవరకు హరిజనుని సభ్యునిగా నియమించలేదు. అయితే హరిజనులకు గిరిజనులకు ప్రత్యేకించిన పదవులలో యోగ్యులైన అభ్యర్థులు లభించే వరకు వాటిని ఖాళీగ వుంచటంకాని లేదా ఇతర వర్గాలవారిని తాత్కాలికంగా నియమించటం కాని జరుగుతుంది."

ఆరోపణకు జవాబు

ప్రతిపక్షాల సభ్యులు చేసిన కొన్ని నిర్దుష్టమైన ఆరోపణలకు ముఖ్యమంత్రి ఈవిధంగా సమాధానం ఇచ్చారు:

విజయవాడ డిప్యూటీ సూపరింటెండెంటు బదిలీ; "ఈయనను హైదరాబాదులోకాక్రాంచికి బదిలీచేశారు. పోలీసు అధికారుల బదిలీలు పోలీసు ఇన్స్పెక్టరు జనరలు చేస్తారు. అందులో ప్రభుత్వానికి ఏమీ సంబంధం లేదు. పైగా ఈ ఉద్యోగి (శ్రీ బి. శా. రెడ్డి) తెలంగాణాకు చెందిన వ్యక్తి. తెలంగాణాకే బదిలీచేశారు."

గుడివాడ ఆర్. టి. ఒ. ఆఫీసులో లంచగొండితనం: "అక్కడ రు 80 వేలు కాజేశాడనే నేరంపై జవాన్‌ను అరెస్టుచేశారు. గుడివాడ సబ్‌కోర్టులో విచారణ జరుగుతోంది. అతను, ఇతర ఉద్యోగులకు సంబంధం వున్నదని చెప్పినమాట నిజమేకాని అంతమాత్రంతో అందరిపైనా చర్య ఎల్లా తీసుకుంటాం. అయినా దర్యాప్తు జరుగుతోంది."

ఇప్పూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం: "జిల్లా ప్రజాపరిషత్ సంఘం తమ ఊరిలోనే కేంద్రాన్ని పెట్టాలని ఏకగ్రీవంగా నిశ్చయించేశారు. కాని ఏదో ఆలస్యం అయిందని మరొక గ్రామంలో పెట్టాలన్నారు. నలుగురు శాసనసభ్యులుకూడ అల్లాగే కోరుతూ వ్రాశారు. ఇది న్యాయం కాదు. ఇప్పుడు గ్రామప్రజలు కేంద్రానికి అవసరమైనభూమి, డబ్బు నిశ్చయం చేశారనడం కుదరదు. అందుకని అక్కడే పెట్టాలని నిశ్చయించాం.

నంబూరి శ్రీనివాసరావు కానకపోయి సభ్యుడు కాకముందే పదిసంవత్సరాలక్రితం ప్రభుత్వం పోరంబోకు అయిదారు సెంట్లు ఆక్రమించుకొని చిన్న పాక వేసుకున్నాడు. తరువాత ఇల్లు కట్టుకున్నాడు. ఇందుకు కమ్యూనిస్టు మెజారిటీగల ఏలూరు పురపాలక సంఘంకూడ సమ్మతించిందని తెలుస్తున్నది. కలెక్టరుకూడ మంజూరుచేశారు."

ఖమ్మంలో గవర్నరు పర్యటన: "శ్రీ భీమసేన్ సాహార్ ఎంతో రుజువర్తనకలవ్యక్తి. మేమెప్పుడైనా విందుకు ఆహ్వానించినా అంగీకరించరు. తనపర్యటన సందర్భంలో ఎవరికీ ఇబ్బంది కలుగకుండా ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటారు. ఆయనకు తెలియకుండా ఎవరైనా క్రిందిఉద్యోగులు ఏపైనా చేశారేమో పరిశీలిస్తాను. మంత్రులమీద ఆరోపణలు చేసినట్లే రాజ్యాధిపతిపై చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. వచ్చే నెల జరుగనున్న కాంగ్రెసు రాజకీయ మహాసభకు విరాళాలు ఇస్తున్నవారికి 'మైనింగ్ పర్మిట్' ఇస్తున్నామనడం నిరాధారం. పరిశ్రమలశాఖ కొయ్యదర్శికి ఈ విషయంలో సంపూర్ణ అధికారాలు ఇచ్చాం. 1956 నుంచి 8 మంది కి మాత్రమే పర్మిటు ఇచ్చాం. రాజకీయ మహాసభ జరపాలని నిర్ణయించేసి రెండు నెలలే అయింది.

శ్రీ కె. యల్. నరసింహారావు (కమ్యూనిస్టు): నేను రాజకీయ మహాసభ గురించి ప్రస్తావించలేదు.

ముఖ్యమంత్రి: "కావచ్చు. కాని ఇల్లాంటి ఆరోపణలు కమ్యూనిస్టులు ఎందుకు చేస్తున్నారో నాకు తెలుసు. ఖమ్మంలో వారి మహాసభ జరిగింది. అంతకంటె పెద్ద పెట్టున కాంగ్రెసు మహాసభ జరుగుతుందని వారికి తెలుసు. దేవనూరు ప్రాజెక్టు: "రెండవప్రణాళికలో చేర్చినమాట వాస్తవమే. కేంద్ర జలవిద్యుత్ కమిషన్‌వారు పరిశీలిస్తున్నారు. హంగేరిక మంజూరు రావలవుంది.

మంత్రి దేవ వెంకట్రాజు కుటుంబానికి భూములు: "పిట్టలబాగిపాలెంలో రాజకీయ బాధితులైనవారికి పది యకరాలు వెంకట్రావుగారు ఇచ్చారు. ఇందులో అక్రమం ఏమీలేదు. రాజకీయ బాధితులకు సహాయం నిబంధనల క్రింద పది యకరాల మెట్టపొలం ఇవ్వవచ్చు. ఇచ్చినప్పుడు ఈ భూమి మెట్టగానే వుంది. 1953 లో తన విజయమైనప్పుడు ప్రభుత్వం స్వీకరించారు వెంకటరావుగారు తియగానే దానిని తోలగించారు. ప్రస్తుతం ఈ వ్యవహారం అంతా కోర్టులో వుంది."

కర్షకారమంగళాలలో జాబితాలు తయారు చేసేటప్పుడు పక్షపాతం చూపిస్తున్నారుంటున్నారు. అనలు ఈ నియమకం వద్దని పోవాలని భావిస్తున్నాను. కొత్తసంఘాల నిర్మాణానికల్లో తప్ప నియామకపద్ధతిని తొలగించే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

నూతివీడులో విద్యుత్ పరఫరా చేస్తే ముంత్రి కె. వి. పరమేశ్వరరావు గారికి బంధువులు ఉన్నారు కాబట్టి చేశారనడం సబబుగా లేదు. ఉపమంత్రులను చేయవలసిన అవసరం ప్రస్తుతం కనబడటంలేదు.

హార్బర్‌కొండపై గవర్నరుకు నేనని నివాసం నిర్మించాలనే తలంపులేదు. అక్కడ ప్రస్తుతం 13 గదుల భవనం కట్టుతున్నారు. అందులో డబ్బు ఇచ్చి అందరూ వుండవచ్చు. కాకపోతే శాసనసభ్యుల చేతనాల విషయంలో ఒక సంఘం చేశాం. వీరు సూచించిన ఇతర సౌకర్యాలను కూడ కల్పించేయత్నం చేస్తాం."

పాఠ్యగ్రంథాల నిర్ణయం విధానం

శాసనమండలిలో విద్యామంత్రి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 4: ఫలానా ప్రచురణకర్తల పుస్తకాలను పాఠ్యగ్రంథాలుగా నిర్ణయించ వలసినదిగా కలెక్టర్లకు ప్రభుత్వం చెప్పే పద్ధతి, ఎప్పుడూ అమలులో లేనే లేదని శాసనమండలిలో విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు నిన్న వివరించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎస్. వి. శాస్త్రి ప్రశ్నకు సమాధానంగా విద్యామంత్రి పై విధంగా చెప్పారు. జిల్లా కలెక్టర్ల సమావేశాలను ఏర్పాటుచేసి ఫలానా ప్రచురణకర్తల పుస్తకాలను పాఠ్యగ్రంథాలుగా నిర్ణయించవలసినదిగా ఇప్పటి ప్రభుత్వంగానీ, ఇదివరకటి ప్రభుత్వంగానీ చెప్పే విధానం ఉన్నదా అని శ్రీ శాస్త్రి అడిగారు.

అటువంటి పద్ధతి అసలు ఎన్నడూ లేనేలేదని మంత్రి అనగా మంత్రి ప్రసంగం (ప్రచురితమైన ఆంధ్రపత్రిక ప్రతిలోని భాగాన్ని ఆ సభ్యుడు చూపించారు. ఆ ప్రసంగంలో మంత్రి పై విధంగా అన్నట్టు ఉన్నది.

తాను ఆ ప్రసంగంలో అట్లా చెప్పనే చెప్పలేదని విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు గట్టిగా చెప్పారు. మరి 1958 ఆగస్టులో ఆ వార్త వెలువడితే ఇంతవరకూ ఎందుకని ఆ వార్తను ఖండించలేదని అడుగగా దిన పత్రికలలో వెలువడే వార్తలన్నింటినీ ఖండించుకొంటూ కూర్చోడమే తనపని కాదని మంత్రి అన్నారు.

ప్రముఖ దినపత్రికలలో ఆంధ్ర పత్రిక

'దినతంతి' పత్రిక తగాదా పరిష్కారం

మద్రాసు, మార్చి 3: 'దినతంతి' పత్రికాధిపతులకు, పత్రికా రచయితలకు వచ్చిన తగాదా పరిష్కారమైంది. మద్రాసు పత్రికా రచయితల సంఘం కృషి ఫలితంగా తీసివేసిన ప్రధాన సబ్ ఎడిటర్ శ్రీ యం. మణ్యుగ వేలను, రిపోర్టర్లు శ్రీ కె. వి. నారాయణన్, శ్రీ బి. కళ్యాణసుందరంలను మరల చేర్చుకొనటానికి యజమానులు అంగీకరించి అనిధంగా గతి సోమవారం కార్మిక కమిషనర్ సమక్షంలో ఒప్పందంపై సంతకాలు చేశారు. సింధ్సన్ గ్రూపు కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ కె. గురుమూర్తి తగాదా పరిష్కారమునకు రాయబారాలు నడిపి చాలా కృషి చేశారు.

ఒప్పందంనుసరించి తిరుచిరాపల్లికి బదిలీచేసిన పత్రికా రచయితలను మద్రాసుకు పిలిపించి వీరందరికీ కూడా అందరితో పాటు మార్చి 1 నుండి హెచ్చించిన జీతాలు ఇస్తారు. ఈ ఒప్పందం మార్చి 4 నుండి అమల్లోకి వస్తుంది.

టెండరు నోటీసు

తూర్పు గోదావరిజిల్లా బోరు యాజమాన్యములో నున్న ఉన్నత పాఠశాలకు కొవలసిన క్షర పాఠాను సప్లయి చేయుటకు 14-3-59 తేదీ సాయంత్రం 4 గంటలవరకు కాకినాడ తూర్పుగోదావరి జిల్లా బోర్డు ఆఫీసులో సీలు వేసిన టెండర్లు జిల్లా బోరు స్పెషలాఫీసరుచేగాని, వారిచే అనుమతిపొందిన క్లిర్కుగారిచేగాని, తీసికొనబడును. సదరు టెండర్లు స్వయముగా గాని, పోస్టు ద్వారాగాని దాఖలు చేసికొనవచ్చును. సదరు టెండర్లు ఆరోజున సాయంత్రం 4-30 గంటలకు జిల్లా బోర్డు ఆఫీసులో తెరువబడును.

టెండరువకు సంబంధించిన ఫారములు, వివరములు వగైరాలు జిల్లాబోర్డు ఆఫీసులో స్వయముగా గాని, పోస్టు ద్వారాగాని తెలుసుకొనవచ్చును.

(సం.) ఎ. వెంకటస్వామి,
ఫోర్ స్పెషలాఫీసర్.
తూర్పు గోదావరిజిల్లాబోరు ఆఫీసు,
కాకినాడ, 2-3-59.

చిట్ టెండరు నోటీసు

సీలు వేసిన టెండర్లు గవర్నమెంటు బోర్డు 59-60 సంవత్సరముల మరమ్మత్తులు, కడప, డివిజనల్ ఇంజనీయరు వారు 18-3-59 తేదీన పా॥ 4 గంటలకు తీసుకొనబడును. అట్లు వచ్చిన టెండర్లు 4-15 నిముషములకు డివిజనల్ ఇంజనీయరుగారిచే తెరువబడును. టెండర్లు యొక్క వివరములు ధరావతు సొమ్ము, టెండరు ఫారములు ఖరీదులు గౌరాలు డివిజనల్ ఇంజనీయరు, అసిస్టెంటు ఇంజనీయరు స్పెషల్ ఆఫీసరు వారి ఆఫీసునందు ఆఫీసు పనిచేయు సమయములో చూడవచ్చును.

టెండరు ఫారములు ఆఫీసు పని చేయు కాలములో 10-3-59 నుండి 17-3-59 తేదీ వరకు డివిజనల్ ఇంజనీయరుగారి ఆఫీసునందు ఫారములు యొక్క ఖరీదులను చెల్లించిగాని III గ్రేడర్ రెమునెరేషన్సు డివిజనల్ ఇంజనీయరుగారి పద్దుకు జమకట్టి చలానాలు పంచి టెండరు ఫారములు తీసుకొనవచ్చును. ఈసొమ్ము తిరుగ ఇవ్వబడదు.

(పతి టెండరుతో సుధరాబడ్డ సొమ్ము డివిజన్లో "రివిజ్యూ డివిజనులకు" చెల్లించి చలానాలుగాని N.P.S పర్తిఫికెట్లు 1-3-59 తరువాతి డివిజనల్ ఇంజనీయరుగారి పేరుతో కొన్నవిగాని జతపరచవలెను. 1-3-59 తేదీకి ముందు కొనబడిన N.P.S. సర్టిఫికెట్లు చెల్లవు.

(సం) తిలక్ బేగు,
డివిజనల్ ఇంజనీరు, హైదరాబాదు, కడప

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పరిశ్రమలు వాణిజ్యశాఖ డైరెక్టరు కార్యాలయం, హైదరాబాదు

1932 సం॥పు మద్రాసు-పరిశ్రమలకు ప్రభుత్వ సహాయం (1928 సం॥పు రద్దు చట్టం

కడపలోని శ్రీ లక్ష్మీ పత్తిశాలా యాజమాన్యం వారు చెందిన శ్రీయుతులు కూనిశెట్టి సుబ్బయ్య, కె. రామసుబ్బయ్యగారు 1922 సం॥పు మద్రాసు-పరిశ్రమలకు ప్రభుత్వ సహాయం చట్టం (1928 సం॥పు చట్టం, (1956 సం॥పు 80 వ ఆంధ్ర సవరణ చట్టంలో వర్తింపజేయబడింది) క్రింద లక్షరూపాయల ఋణం కొరకు ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టినారు.

యంత్రాలు కొనుగోలుకూ, పరిశ్రమ నెలకొల్పబడికి, ఋణానికి హామీగా పుంచిన భూమిలో భవనాలు, యంత్రాలు మొదలగు ఋణాలను తీర్చుకోటానికి ఉద్దేశించి యీ ఋణం కొరబడింది.

ఈ పరిశ్రమకు కోరిన సహాయం చేసే సందర్భంగా ఏవైనా అభ్యంతరాలు చెప్పకోదలచిన వ్యక్తులు, తమ పేరు, చిరునామా, వృత్తి వివరాలు పేర్కొంటూ తమ అభ్యంతరాలకు గల కారణాలను స్పష్టంగా వివరిస్తూ సమక్షంలో వచ్చి అభ్యంతరాలను విశదీకరించదలచుకొన్నట్లు నోటీసు ద్వారా హైదరాబాదులోని పరిశ్రమల వాణిజ్యశాఖ డైరెక్టరు తెలియపరచాలి. ఆ నోటీసు పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టరుకు యీ ప్రకటన జరిగిన 30 రోజులలోగా అందాలి. అభ్యంతరాలను పరిశ్రమలు వాణిజ్యశాఖ డైరెక్టరుగారు హైదరాబాదులో చిరాగలీ వీధిలో గల వారి కార్యాలయంలో మున్ముందు నిర్ణయించి ప్రకటించే తేదీనాడు విని విచారణ చేస్తారు.

డైరెక్టరు,
పరిశ్రమలు, వాణిజ్యశాఖ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

కడప పురపాలన: ఈ యేడు అదనంగా రు 4 లక్షలు ఖర్చు

ఆర్థికస్థితిపట్ల కమిషనర్ సంతృప్తి: 59-60 ఆయవ్యయ అంచనాల ప్రతిపాదన

కడప, మార్చి 2: కడప పురపాలక సంఘం 1959-60 వ సంవత్సరం బడ్జెట్‌ను పురపాలక సంఘానికి అందజేస్తూ పురపాలక సంఘ ఆర్థిక స్థితి సంతృప్తికరమని కొత్తకమీషనరు శ్రీ డి. రామచంద్రారెడ్డి తెలియజేశారు. ఈ బడ్జెట్ అందవాలలోనూ, సవరించిన బడ్జెట్ అందవాలలోనూ లెక్కలు వేసిన విధానాన్ని సక్రమంగా జరిగితే బడ్జెట్ అందవాలలో చేర్చిన పనులన్నీ సక్రమంగా జరుగుతవని ఆశిస్తున్నామని కూడా కమిషనరు నివేదికలో ఉన్నది. 1959-60 లో మొత్తం ఆదాయం రు 12,59,964, మొత్తం ఖర్చు రు 14,01,682. ఈ ఆర్థిక సంవత్సరం రు 2,70,014 నిలవతో ప్రారంభమై రు 1,28,886 నిలవతో సమాప్తమవుతుంది. కిందటి సంవత్సరం కంటే ఈ యేడు ఖర్చు రు 4 లక్షలు పెరిగింది. ఈ పురపాలక సంఘాన్ని ప్రథమశ్రేణి పురపాలక సంఘంగా చేసినందున ఉద్యోగుల పద్దున అదనంగా ఖర్చు చేయవలసి రావటం ఈ యేడు ఖర్చు పెరగడానికి ఒక కారణం.

దుమ్ములకుంట రోడ్లనిర్మాణం, కొన్ని రోడ్లను సిమెంటురోడ్లుగా మార్చడం, పాకీ పనివారికి కొత్త నివాస గృహాల నిర్మాణం, బస్సుల నిలయం నిర్మాణం, నాటక ప్రదర్శనమందిరం నిర్మాణం వంటి పాటిని పెట్టుబడి ఖర్చులలో చేర్చారు.

1958-59 సవరించిన బడ్జెట్ అంచనాలను, 1959-60 బడ్జెట్ ప్రతిపాదనలనూ కిందటి నెల 28 వ జరిగిన సమావేశంలో, కొన్ని సవరణలతో పురపాలక సంఘం ఆమోదించింది. (స్వ. వి)

జగ్గయ్యపేట ఉన్నత పాఠశాల భవనం

స్థానికసంస్థల అధికారికి విజ్ఞప్తి

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 20: కృష్ణా జిల్లాబోర్డు ఎనిమిది సంవత్సరాలకింటట ప్రారంభించిన జగ్గయ్యపేట ఉన్నత పాఠశాల భవన నిర్మాణం పీలైనంత త్వరగా పూర్తిచేయుంచ వలసినదిగా కోరుతూ స్థానికసంస్థల ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ జి. సింహాద్రి మండల కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జి.వి. ఆర్. సుబ్బారావు ఒక విజ్ఞప్తిని సమర్పించారు. జగ్గయ్యపేట పంచాయతీని తగ్గిపోకుండుకు స్థానికసంస్థల ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ సింహాద్రి ఈ నెల 16 వ ఇక్కడికి వచ్చారు. స్థానిక ఉన్నత పాఠశాలకోసం అని ఎనిమిది సంవత్సరాలకింటట ప్రారంభించిన భవన నిర్మాణం ఎంగుడకో ఆగిపోయి పాలుగు సంవత్సరాలయినది. ఆ సంగతిని విజ్ఞప్తిలో స్థానికసంస్థల ఇన్‌స్పెక్టరు జనరల్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుత ఆర్థిక స్థితులలో స్థానిక పంచాయతీని పురపాలక సంఘంగా మార్చడం ప్రజలకు అంత అనుకూలంగా ఉండదనీ కూడా విజ్ఞప్తిలో వివరించారు.

తాడేపల్లిగూడెం పురపాలక వార్డులు

మండల కాంగ్రెసు విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 22: పురపాలక సంఘం ఎన్నికలకోసం తాడేపల్లి పురపాలక ప్రాంతాన్ని వార్డులుగా విభజించి, వివరాలను పురపాలక సంఘ ప్రత్యేకోద్యోగి లోగడ ప్రకటించారు. ఆ వార్డులు న్యాయంగా నే నిర్ణయమైనవని ప్రజలు భావిస్తున్నారు. కనుక వాటిని మార్చవద్దని పురపాలక సంఘం ప్రత్యేకోద్యోగికి తాడేపల్లిగూడెం మండలకాంగ్రెసు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. సదరు జాబితాకి శ్రీ మండల గౌరవాధ్యక్షత వహించారు. (స్వ. వి.)

విద్యార్థి సైనికుల శ్రమదాన శిబిరం

మట్టిరోడ్డు నిర్మాణం

చిలకలపూడి, ఫిబ్రవరి 21: బందరు విభాగం విద్యార్థి సైనికదళం ఆధ్వర్యాన 15 వ తేదీన గూడూరులో శ్రమదాన శిబిరం ఏర్పాటయింది.

శిబిరంలో 20 నుండి ఉపాధ్యాయులు, 480 విద్యార్థి సైనికులు పాల్గొంటున్నారు. వీరు శ్రమదానం చేసి గూడూరు నుంచి తుమ్మలపాలానికి మట్టిరోడ్డు నిర్మిస్తున్నారు. శిబిరానికి గూడూరు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వై. వి. రాఘవరావు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో ఏర్పాటైన సభకు పలువురు గ్రామప్రముఖులు, ఉద్యోగులు హాజరయ్యారు శిబిరవాసులకు గూడూరు, తుమ్మలపాలెం గ్రామస్థులు అన్ని విధాలతోడ్పడుతున్నారు. శిబిరం 24 వ తేదీ వరకు ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్‌లో చిన్న నీటివనరులఅభివృద్ధి

లోక్‌సభలో వ్యవసాయ మంత్రి జవాబు

న్యూఢిల్లీ, మార్చి 3: ఆంధ్రప్రదేశ్‌లో చిన్న నీటివనరుల పథకాల నిమిత్తం 1958-59 సంవత్సరాంతం వరకు 189.66 లక్షల రూపాయల ఆర్థిక సహాయం యివ్వడానికి అంగీకరించబడింది. కాని ప్రస్తుత విధానం ప్రకారం, 1958 డిసెంబరు మాసాంతం వరకు అయిన ఖర్చుకు మరించీ, 1959 జనవరి నుంచి మార్చి వరకు కొనగల ఖర్చుకు మరించీ, రాష్ట్ర ప్రభుత్వంనుండి అందే సమాచారాన్ని బట్టి, జరుగుతున్న ఆరక సంవత్సరం చివరతో డబ్బు మంజూరు చేయబడుతుంది.

వ్యవసాయ మంత్రి డా॥ పి. ఎస్. దేశముఖ్ రాజ్యసభలో ఈ వేళ శ్రీ వి. ప్రసాదరావు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ పై సంగతి వెల్లడించారు.

ఆంధ్రమహిళా సభకు కేంద్ర సహాయం

సహాయ నర్సుల శిక్షణకరు. 31 వేలు మంజూరు

న్యూఢిల్లీ, మార్చి 3: కేంద్ర ఆరోగ్య మంత్రిత్వం సమాజాభివృద్ధి కార్యక్రమం క్రింద 1958-59 లో సహాయ నర్సులు, మంత్రసానుల శిక్షణకు గాను ఆంధ్ర మహిళాసభ నర్సింగ్ కేంద్రానికి రు. 31 వేలు విరాళంగా మంజూరు చేశారు.

ప్రతిపక్షాలవారిని 'శత్రువులు' అనవచ్చు

సభాపతి అభిప్రాయం

హైదరాబాదు, మార్చి 3: ప్రతిపక్ష సభ్యులను "శత్రువులు" అనడం సభా సంప్రదాయాలకు విరుద్ధం కాదని, సభాపతి శ్రీ కాళేశ్వరరావు చెప్పారు. అయినా అలా అనేకన్నా, ప్రతిపక్షం వారు అని సంబోధించడం మంచిదని సూచించారు.

ముఖ్యమంత్రి ప్రతిపాదించిన గ్రాంట్ల పద్దుపై శ్రీ సుబ్బారావు మాట్లాడుతూ ప్రజలు తమ శత్రువులను బలపరచరాదని మంత్రులు ప్రసంగాలు చేసేందుకు హక్కున్నదన్నారు. ఇలా ప్రసంగించడంపట్ల శ్రీ భట్టం శ్రీరామమూర్తి ఆక్షేపణ తెలిపారు. దానిపై శ్రీ సుబ్బారావు ప్రసంగిస్తూ "మా ప్రభుత్వాన్ని పడగొట్టే వారంతా మా శత్రువులే" నన్నారు. ఇందుకు శ్రీ శ్రీరామమూర్తి ఆక్షేపణ తెలిపారు. దానిపై సభాపతి పైవిధంగా తమ నిర్ణయం ఇచ్చారు.

వ్యవసాయకూలీలకు కనీస వేతనం

సంవత్సరాంతంలోగా నిర్ణయం

మద్రాసు, మార్చి 3: ఈ సంవత్సరాంతంలోగా ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు నిర్ణయిస్తుందని పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ ఇవ్వాళ శాసనసభలో చెప్పారు. వ్యవసాయ కూలీలను కనీస సమ జూరీల చెల్లింపు చట్టంక్రిందకి తీసుకొని వస్తారని తెలియజేశారు.

నగరిలో కలరా

నగరి, మార్చి 3: నగరిలో కలరా వ్యాధి 18 మందికి సోకి 13 గురు మరణించారు. ఆరోగ్యశాఖ ఉద్యోగులు 2737 మందికి టీకాలు వేశారు.

(స్వ. వి)

వాల్మీకి రామాయణ పురాణ కాలక్షేపం

హైదరాబాదు, మార్చి 3: శ్రీకొలిదాసు రామచంద్రరెడ్డి ఫౌండేషన్ కన్యకాపరమేశ్వరీదేవి దేవస్థానంలో నేటి నుంచి నెలరోజులపాటు వాల్మీకి రామాయణ పురాణకాలక్షేపం రోజూ రాత్రి గం. 9.48 నుంచి గం. 10-45 వరకు జరుగుతాయి.

మంత్రుల, అధికారుల ఆస్తి పాస్తులు

దర్యాప్తుచేయించాలని రావి నారాయణరెడ్డి సూచన: సిద్ధమేనని ముఖ్యమంత్రి జవాబు

హైదరాబాదు, మార్చి 4: మంత్రుల, అధికారుల ఆస్తిపాస్తులనుగురించి దర్యాప్తు చేయించడానికి ఒకసంఘాన్ని వేయాలని, నిన్న శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ రావి నారాయణరెడ్డి సూచించగా, అందుకు అభ్యంతరమేమీ లేదని ముఖ్యమంత్రి సంజీవరెడ్డి చెప్పారు.

హైకోర్టున్యాయమూర్తి అధ్యక్షుడుగా సంఘాన్ని నియమించడానికి ఈ విషయమై ప్రతిపక్షాలను, సభాపతిని సంప్రదించడానికి సిద్ధమేనని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వం సాధించిన విజయాలను గమనించకుండా అకారణంగా ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని విమర్శించ తగదని ముఖ్య మంత్రి ప్రతిపాదించిన మంత్రులూ, సచివాలయం సిబ్బంది, గవర్నరు కార్యాలయ సిబ్బంది వేతనాల పద్దుపై నిన్న శాసనసభలో జరిగిన చర్చలో పలువురు సభ్యులు విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగులను తగిలించడం సరయిన పద్ధతి కాదనీ, అనవసర ఖర్చులను తగ్గించడం అవసరమనీ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు. శాసనసభ్యుల వేతనాలు పెంచే అలోచనకు తాను వ్యతిరేకినంటూ గవర్నరు తీసుకుంటున్న తన వేతనంలో నూటికి రు. 10 తగ్గించుకొంటామన్నారు. కనుక మంత్రులు నెలకు రు. 500 వేతనమైనా తీసుకోవాలి లేదా నూటికి రు. 10 తగ్గించుకోవడానికైనా అంగీకరించాలన్నారు. సరయిన పద్ధతిలో బడ్జెట్ తయారు కావలసిన విమర్శించారు.

ప్రభుత్వం సాధించిన ఘన విజయాలను విస్మరించి అడిపనిగా ప్రభుత్వాన్ని ప్రతిపక్షపక్షాలు విమర్శించడం సమంజసంగా లేదంటూ, పరిపాలనా నిర్వహణ తీరూ సంతృప్తి కలిగించడం లేదని శ్రీ ఆంతోని రెడ్డి (కాం) చెప్పారు. అప్పుడప్పుడు ఆకస్మాత్తుగా గ్రామాలకూ, పట్టణాలకూ మంత్రులు వెళ్ళి తనిఖీ చేసినట్లే బాగుంటుందని సూచించారు. ఎంతపని జరిగింది అనే అంశంకంటే ఎంతసేపు పని చూపించామనే అంశానికి అధిక ప్రాముఖ్యం ఇస్తున్నందుకు విచారం ప్రకటించారు.

ఆర్థిక విధానాలూ, పన్నుల విధానాలవంటి వాటిని రూపొందించేముందు ప్రతిపక్షాల సహకారాన్ని ప్రభుత్వం అర్థిస్తే బాగుంటుందని శ్రీ కె. పున్నయ్య (కాం) సూచించారు. మంత్రులకు పంపించే విజ్ఞప్తులు అందేట్టు ప్రజలకు తెలియజేయడం అవసరమన్నారు.

కాన్ గజెటెడ్ ఉద్యోగులలో కొద్దిమంది రాజకీయాలు మాట్లాడినంతమాత్రాన వారిలో రాజకీయ దృష్టి ఎక్కువైనదని భావించరాదని ప్రభుత్వానికి శ్రీ జి. నరసింహమూర్తి (కాం) విజ్ఞప్తి చేశారు. తక్కువ వేతనాల ఉద్యోగుల జీతాల సమస్య పరిశీలనకు మళ్ళీ ఒక సంఘాన్ని నియమించవలసినదిగా డాక్టరు చెన్నారెడ్డి చేసిన సూచన న సు శ్రీ పున్నయ్య బలపరిచారు. ప్రణాళికను సక్రమంగా అమలు జరుపగలగడానికి వీలుగా ఉద్యోగుల సహకారాన్ని సంపాదించడానికని ఉద్యోగులకోసం ఒక కోటాయినా పరిష్కరించాలని ప్రభుత్వం వచ్చించాలన్నారు.

సోమశిల ప్రాజెక్టు

పద్దును శ్రీయుతులు కె. అప్పారావు, కల్లూరు సుబ్బారావు, బి. కృష్ణయ్య గారలు బలపరిచారు. నెల్లూరు జిల్లాలో అనవసరంగా వాలుగు లక్షల ఎకరాలకు నీళ్ళు పట్టయిచేసే సోమశిల ప్రాజెక్టును వెంటనే నిర్మించవలసినదిగా శ్రీ బి. కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

సమ్మెచేసే హక్కు కాన్ గజెటెడ్ ఉద్యోగులకు లేనేలేదు శ్రీ కల్లూరు సుబ్బారావు వాదించారు.

కాన్ గజెటెడ్ ఉద్యోగుల వేతనాల నిర్ణయానికి ఆర్థిక నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేయవలసినదిగా శ్రీ రత్నప్రభాపతి (సో) సూచించారు. శ్రీ కల్లూరు సుబ్బారావు సూచించినట్లు కాన్ గజెటెడ్ ఉద్యోగులకు ప్రభుత్వం ఆహారధాన్యాలనంటే వాటిని సరయి చేస్తే బాగుంటుందన్నారు.

నిరాధారమైన ఆరోపణలు

విజ్ఞప్తులను తీసుకుని పనులు జరిపిందటంలో ముఖ్యమంత్రి, ఇతరమంత్రులు ఎత్తుపాతి వైఖరి అవలంబిస్తున్నారనే ఆరోపణలు నిరాధారమైనవని శ్రీ ఎన్. సి. శేషాద్రి (కాం) వాదించారు. రెవిన్యూబోర్డును రద్దుచేసేపని త్వరగా జరిపించవలసినదిగా కోరారు.

వేతనాలసంఘంలో శ్రీ సుందరయ్య ఉన్నమాటా, కమ్యూనిస్టుపార్టీని అయిన సంప్రతించినమాటా నిజమే అయినా, అనివేదికపట్ల కాన్ గజెటెడ్ ఉద్యోగులలో వచ్చిన మార్పులను దూచిన తరువాతనే నివేదికలోని తప్పులు కమ్యూనిస్టుపార్టీకి తెలిసివచ్చినవని ప్రతిపక్షం నాయకుడు శ్రీ రావి నారాయణరెడ్డి వివరించారు. తప్పును గ్రహించడంలోనే గొప్పతనం ఉంటుందని గమనించడం అవసరమన్నారు. తనవాస్తవాన్ని ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి అవగాహన చేసుకొని కమ్యూనిస్టు పార్టీని ఆడిపోసుకోడం మానాలన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంతో సహకరించడం అంటే ప్రభుత్వం చేసిన ప్రతిపనినీ ఆమోదించడం కాదన్నారు. తక్కువ మొత్తాల నిలవ ఉద్యమంలో తమపక్షం సహకరించాలని అనుకొన్నదనీ గ్రామాలలోని ప్రజలను రెవిన్యూ అధికారులు అనవసరంగా ఒత్తిడి చేస్తున్నారనీ శ్రీ వారాయణరెడ్డి వివరించారు. మంత్రుల ఆస్తులూ, అధికారుల ఆస్తుల వ్యవహారాన్ని విచారించేందుకు ఒక సంఘాన్ని నియమిస్తే బాగుంటుందని సూచించారు.

అంతలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికలిపించుకుని అవసరమైతే ఇందుకు హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షుడుగా ఒక సంఘాన్ని నియమించడానికీ, ప్రతిపక్షాలనూ, సభాపతినీ సంప్రదించడానికీ తాను సిద్ధమేనని విశదీకరించారు.

గ్రామాలకు త్వరగా విద్యుచ్ఛక్తి సప్లయి చేయించవలసినదిగా శ్రీ పద్మనాభరెడ్డి (కాం) విజ్ఞప్తిచేశారు.

శ్రీ కె. యల్. నరసింహారావు (కమ్యూ) ప్రసంగించిన తరువాత శ్రీ డి. రామబ్రహ్మం (కాం) మాట్లాడుతూ శాసనసభ్యుల వేతనాలను ఎక్కువచేసే ఆలోచనను పలవరించారు.

శ్రీకాకుళం జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యంకావడానికి కారణం ప్రతిపక్షసభ్యులని శ్రీ పోతుల గన్నయ్య (కాం) ఆరోపించారు. "ప్రజలు ఏడవడంలేదు. ప్రజాప్రతినిధులు ఏడిపిస్తున్నారు." అని చెప్పారు.

విపరీతాలు

ప్రజలలో చాలా అసంతృప్తి ఉన్నదనీ, ప్రభుత్వ పక్షం సభ్యులు ఇప్పటి ధోరణిలోనే ఇక ముందు కూడా ప్రసంగిస్తే చాలా ప్రమాదాలు రావచ్చునని డెమొక్రటిక్ పార్టీ నాయకుడు డాక్టరు చెన్నారెడ్డి అన్నారు. రెవిన్యూబోర్డును త్వరగా రద్దుచేసి ఇతర రాష్ట్రాలలో మాదిరిగా ప్రాంతీయ కమిషనర్లను ఏర్పాటు చేయవలసినదిగా సూచించారు. ప్రజాస్వామ్య సంప్రదాయాలకు అనుగుణంగా సాధ్యమైనంతవరకూ ప్రభుత్వంతో సహకరించడానికి తాను సిద్ధమేనన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న టాటన్‌హామ్ పరిపాలనా నిర్వహణ పద్ధతి పాతికేళ్లనాటి దన్నారు. న్యాయశాఖాధికారి అధ్యక్షుడుగా ఉద్యోగుల వేతనాల సమస్య పరిశీలనకు ఒక సంఘాన్ని నియమించ వలసినదిగా సూచించారు. పరిపాలనా నిర్వహణలో అధికారపక్షం కలిసిమెలిసి కొంటున్నదనే ఆరోపణ నిజమేనంటూ "ప్రజలకు మించిన ప్రాధాన్యత యేపార్టీకీ లేదన్నారు. తెలంగాణా ప్రాంతీయ సంఘం నిజామించిన ఉపసంఘాల నివేదికలలోని ఎన్నికూచనలను ఎంతమేరకు ప్రభుత్వం అమలు జరిపినదీ తెలియడంలేదు. కనుక ఆ నివేదికలను వెంటనే అందజేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు. గవర్నరు సిబ్బంది ఖర్చు తగ్గించే ఆలోచన తమకు నచ్చినదన్నారు.

చిన్నగంజాం పంచాయతీ

చీరాల, ఫిబ్రవరి 28: చిన్నగంజాం పంచాయతీ అధ్యక్షులుగా శ్రీ పలివేటి శ్రీరాములు ఎన్నికైనారు. వేటపాలెం ప్రాంత అభివృద్ధిశాఖ ఉద్యోగి శ్రీ బి. విరయ్య ఈ ఎన్నిక జరిపించారు.

బెరుబరీ దావా: హైకోర్టు అధికారం

అటార్నీ జనరల్ శ్రీ సెతల్వాడ్ వాదం

కలకత్తా, మార్చి 3: బెరుబరీ బదలాయింపు సందర్భంలో ఆచార్య నిర్మల్ బోస్ దరఖాస్తును దాఖలు చేసుకోవడానికి అధికారం కలకత్తా హైకోర్టుకు లేదని అటార్నీ జనరల్ శ్రీ ఎం. సీ. సెతల్వాడ్ చేసిన హైకోర్టులో ఆచార్య బోస్ దరఖాస్తుపై జరుగుతున్న విచారణలో వాదించారు.

ఆచార్యబోస్ వేసిన దావాలో ప్రతివాదులు భారత ప్రభుత్వ కార్యదర్శులనీ, వారి నివాసాలుగానీ, కచేరీలుగానీ పశ్చిమ బెంగాల్‌లో లేవనీ, పైగా ఈ బదలాయింపుకు సంబంధించిన ఒప్పందం ప్రభుత్వానికి చెందిన విషయమనీ, దానిని ఒక వ్యక్తిగత న్యాయస్థానంలో సవాల్ చేయటానికి వీలు లేదనీ శ్రీ సెతల్వాడ్ అన్నారు.

న్యాయమూర్తి శ్రీ నీహార్, ప్రతివాదులు ఏ ప్రదేశాన్నయినా అన్యజిల్లాకి అప్పగించేందుకు కృషిచేస్తే యులే పుణ్యరా అనీ, అడ్డుగా జరుగుతుందనీ అడిగారు.

భారతప్రభుత్వం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంద్వారా ఆ పని చేస్తుందనీ, కేంద్రం ఆదేశించినప్పుడు రాష్ట్రం ఆ ప్రకారం చేయాలనీ, రాజ్యాంగంలోని 256 వ నిబంధన ఈ విషయాన్ని వ్యక్తం చేస్తుందనీ శ్రీ సెతల్వాడ్ అన్నారు.

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా, లోకల్ లైబ్రరీ అధారిటీ వారి యాజమాన్యమున యున్న గ్రంథాలయములకు మరియు లోకల్ లైబ్రరీ అధారిటీ ఆఫీసునకు సుమారు రు. 7000 లు కిమ్మతుచేయు చేతి కొయ్యతో చేయబడిన ఫర్నీచరు సప్లయి చేయుటకు మరియు రు. 8000 లకు అచ్చుపనులు చేసియిచ్చుటకు, సీలు వేసిన టెండర్లు కోరడమైనది. ప్రతి ఒక్కదానికి ప్రత్యేకమైన సీలువేసిన కవర్లు దాఖలుచేయవలెను. ప్రతి టెండరు ప్రతి అయిటమునకు రు. 200 లు ధరావతు స్టేటు బ్యాంకు లోనైనా చెల్లించి డ్రాఫ్ట్ మూలకముగానుంటూరు స్టేటుబ్యాంకుందు యిచ్చునట్లు పంపవలెను. సదరు టెండర్లు 10-3-1959 వ సాయంత్రం 4.30 గంటలకు లోకల్ లైబ్రరీ అధారిటీ చేర్మన్‌వారి సమక్షములో శ్రీ జిల్లా విద్యాశాఖాధికారి మరియు సెక్రటరీ, గుంటూరుజిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీ వారిచే తెరవబడును పూర్తి వివరములకు, ఆఫీసు పని చేయు కాలమునందు శ్రీ జిల్లా విద్యాశాఖాధికారిని కలుసుకొని తెలుసుకొనవచ్చును. (సం.) ఎ. జగన్నాథరావు, జిల్లా విద్యాశాఖాధికారి, గుంటూరు మరియు సెక్రటరీ గుంటూరు జిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీ, గుంటూరు

ఉత్తమ జ్యోతిష గ్రంథములు

మహాత్ములచే వ్రాయబడిన వావి తెలుగు - భృగుసంహిత 1 భా. 2-8-0 భృగుసంహిత రాజకొండ. 5 రూ. హస్తసాముద్రికం 0-8-0 ఎవరంగిట వారు ఫలములను తెలుసుకోవచ్చు. శ్రీ సూర్యనారాయణ జ్యోతిషాలయం, యూ. సాం. తూర్పు గోదావరి జిల్లా.

జగ్గయ్యపేట కో-ఆపరేటివ్ సొసైటీ లి॥
No. H 862,
జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా.

టెండరు నోటీసు

ఈ దిగువన ఉదహరించిన పనులకు సీలు వేసిన టెండర్లు 14-3-59 వ తేదీ పా॥ 2 గం.ల లోపుగా, జగ్గయ్యపేటలో వున్న సంఘము ఆఫీసులో సెక్రటరీ గారికి దాఖలు చేయవలయును. ఇతర వివరములు పై ఆఫీసులో తెలుసుకొనవలయును.

14-3-59 వ తేదీ సా. 4 గం.లకు టెండర్లు పరిశీలించి ఖాయము చేయబడును. పై సంఘముతాలూకు జగ్గయ్యపేటలోని మార్కెటు యార్డుకు రెండు రుగా వున్న ఖాళీస్థలములో గోడౌనులు కట్టుట, ఎస్టిమేట్లు మొత్తం రు. 82,000 వరావతు రు. 1,600 లు.

షరా:—ధరావతు సొమ్ము యీ సొసైటీ తాలూకు విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు, బ్రాంచి జగ్గయ్యపేటలోవున్న కరెంటుఖాతాలో జమకట్టి సదరు బ్యాంకు చలానా, టెండరుతో సహా దాఖలు చేయవలెను. లైసెన్సుగల కంట్రాక్టర్లు మాత్రమే టెండర్లు పెట్టవలయును.

(సం) చిల్లకంటి పూర్ణచంద్రరావు,
ప్రెసిడెంటు.
జగయ్యపేట, 28-2-59.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పరిశ్రమలు వాణిజ్యశాఖ డైరెక్టరు కార్యాలయం, హైద్రాబాదు

1923 సం॥పు మద్రాసు - పరిశ్రమలకు ప్రభుత్వ సహాయ చట్టం (1928 సం॥పు 5 వ చట్టం)

అనంతపురంజిల్లా. గుత్తితాలూకా, పెద్దవడుగూరులోని మెసర్స్ కె. చిన్నారపరెడ్డి అండ్ కంపెనీవారు 1922 సం॥పు మద్రాసుపరిశ్రమలకు ప్రభుత్వసహాయం చట్టం (1928 సం॥పు 5 వ చట్టం, 1956 సం॥పు 80 వ ఆంధ్ర సవరణ చట్టంలో వర్తింపజేయబడింది.) కింద రు. 75000 లు ఋణం కొరకు ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టినారు.

యంత్రాలు కొనుగోలుకూ, పరిశ్రమ పెట్టుబడికి ఉద్దేశించి యీ ఋణం కోరబడింది. పెద్దవడుగూరులోని భవనము మొలకలాళ్ళపల్లి గ్రామములు, పెద్దవడుగూరులోని హామీగా చూపబడింది.

ఈ పరిశ్రమకు కోరిన సహాయం చేసే సందర్భంగా ఏవైన అభ్యంతరాలు చెప్పకోదలచిన వ్యక్తులు తమ పేరు, చిరునామా, వృత్తి వివరాలు పేర్కొంటూ తమ అభ్యంతరాలకు గల కారణాలను స్పష్టంగా వివరిస్తూ సమక్షంలో వచ్చి అభ్యంతరాలను విశ

అనకాపల్లి, ఫిబ్రవరి 28: కళింగోట ప్రాంత అభివృద్ధిశాఖ ఆధ్వర్యాన కళింగోటలో ఈ నెల 26, 27 తేదీలలో (మేలా) ఉత్సవం జరిగింది. విశాఖపట్టణం రెవన్యూ డివిజనల్ అధికారు అధ్యక్షత వహించారు. పశు ప్రదర్శన, జపారంగవధి, వైజ్ఞానిక కార్యక్రమం జరిగినవి. (స్వ. వి.)

మార్చి 5 వ తేదీ గురువారం
సాయంత్రం 6-30 గంటలకు.
రాజా అణ్ణామలై హాలులో
రేఖా & మురళీ ఆరువారి
'శాంతి నివాసం'
టికెట్లు : రు. 10, 5, 3, 2, 1.

మోటారు మాన్యుయల్
మెకానికల్ భాగము రు. 6/-, ఎలెక్ట్రికల్ భాగము రు. 6/-, స్టీమ్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5/-, ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5/-, మెకానిక్స్ గైడ్ రు. 5/-. అన్నియు తెలుగు పుస్తకములు. కోట యజ్ఞరామశర్మ, ఎం. ఇ; చింతకుంట పాలెం, బందరు పోస్టు, (కృష్ణాజిల్లా.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పరిశ్రమలు వాణిజ్యశాఖ డైరెక్టరు
కార్యాలయం, హైదరాబాదు.

1922 సం. పు. మద్రాసు-పరిశ్రమల ప్రభుత్వ సహాయం చట్టం-1920 సం పు రక చట్టం-కృష్ణాజిల్లా, రామవరపాడు పోస్టు, ఎనికేపాడులోని శ్రీ సుబ్బయిండస్ట్రియల్ యింజనీరింగ్ కంపెనీ-ప్రైవేటు-లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరు, శ్రీ కేవిసూరు మూర్తి నారాయణ 1922 సం. పు మద్రాసు-పరిశ్రమలకు ప్రభుత్వ సహాయం చట్టం-1928 సం. పు రక చట్టం, (1956 సం. పు 80వ ఆంధ్ర సవరణ చటంలో వర్తింపజేయబడింది.) క్రింద ఒక లక్షరూపాయల ఋణంకొరకు ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టినారు.

2. రు. 12500ల మేరకు ఋణానికి జామీనుగా వుంచిన భూములు భవనాలు యంత్రాలమీద మొదటి పూర్వపు ఋణాలు తీర్చుకోటానికి, రు. 50,000లు వర్కింగ్ పెట్టుబడికి రు. 10,000 గిడ్డంగులు, కొత్త పెట్టుబడి నిర్మాణానికి ఉద్దేశించి ఋణం కొరబడింది.

ఈ పరిశ్రమకు కోరిన సహాయంచేసే విషయంగా ఏవైనా అభ్యంతరాలు వున్నట్లయితే వివరములు, తమ పేరు, చిరునామా, పృథివివరాలు పేర్కొంటూ తమ అభ్యంతరాలకు గల కారణాలను స్పష్టముగా వివరిస్తూ సమక్షంలో వచ్చి అభ్యంతరాలను విశదీకరించదలచు వారు పోటీను ద్వారా హైదరాబాదులోని పరిశ్రమల వాణిజ్యశాఖ డైరెక్టరుకు తెలియజేయవలెను. ఆ నోటీసు [illegible] డైరెక్టరుకు [illegible] 30 రోజులలోగా అందవలెను. అభ్యంతరాలను పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టరుగారు హైదరాబాదులో చిరాగలీ వీధిలోగల వారి కార్యాలయంలో మున్ముందు నిర్ణయించి పరిష్కరించే రోజునాడు వినిపించవలసివారు తెస్తారు. డైరెక్టరు
పరిశ్రమలు, వాణిజ్యశాఖ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

క్రీడారంగం

బెంగాల్ పై హైదరాబాద్ గెలుపు

జాతీయ ఫుట్‌బాల్ పోటీ: కర్ణన్ ప్రతిభావంతమైన ఆట

మద్రాస్, మార్చి 4: ఫుట్ బాల్ దేశీయ ఛాంపియన్ షిప్ పోటీలలో నిన్న సాయంకాలం హైదరాబాద్ బెంగాల్ పై విజయం సాధించింది. సెంటర్ ఫార్వర్డ్ కర్ణన్ ఆట ఆఖరు క్షణాలలో అద్భుతంగా చేసిన ఒక్క గోలు హైదరాబాదుకు గెలుపును సమకూర్చింది.

దేశంలో ప్రఖ్యాతిగాంచిన ఈ రెండు జట్టుల ఆట నిన్న సాయంత్రం ఆసాంతం మద్రాసు ప్రేక్షకుల పోరాటం నడిచి సాగింది. పదివేలమంది ప్రేక్షకులు ఎంతో కుతూహలంతో, రెప్పవేయకుండా తిలకించారంటే అతిశయోక్తి కాదు. రెండు జట్టులలోనివారుకూడా చూపిన వేగం, నైపుణి, శారీరక్యం ప్రేక్షకులను అలరించివేశాయి. ఫుట్ బాల్ ఆట అంటే ఇది అనిపించింది. న్యాయానికి 'డ్రా' కావటమే ఇటువంటి ఆటకు సరియైన పర్యవసానం. కాని బెంగాల్ కు అదృష్టం లేక పోయింది. వారిఫార్వర్డ్లు బంతిని అవకాశాలు చూడింటని జారవిడుచుకొన్నారు. అయితే వారి రక్షణశ్రేణి దిటవుగా నిలబడి, హైదరాబాదు ఫార్వర్డుల దాడులను అరికట్టింది.

ఇక ఆట డ్రా అయినట్లే అని అందరూ అనుకొంటూ వుండగా కర్ణన్ కు రావలసిన అవకాశం వచ్చింది. రైట్ ఇన్ హమీద్ అందు చూపి ఒక బంతిని కర్ణన్ కిచ్చినాడు. దానిని దొరకబుచ్చుకొని కర్ణన్ తన సహజ శాకచక్యంతో, చుట్టుగా బెంగాల్ ఆటగాళ్ళను తప్పించుకొని ముందుకుపోయి గోలు చేసేశాడు.

హైద్రాబాద్ జట్టు: సబీర్; అజీజ్, అబ్దుల్ హసన్; పాట్రిక్, కలీం, యూసఫ్ ఖాన్; మొయిన్, హమీద్, కర్ణన్, బాల్చికర్, యూసఫ్.

బెంగాల్ జట్టు: గుహ; రహ్మాన్, ఎస్. గుహ; రాంబహదూర్, అహ్మద్ హుస్సేన్, నంది; బాబర్జీ, రహీం తుల్లా, డా మోదర్, గోస్వామి, బలరాం.

హాకీ దేశీయ ఛాంపియన్ షిప్

భోపాల్ పై పాటియాలా గెలుపు

హైదరాబాద్, మార్చి 4: హాకీ దేశీయ ఛాంపియన్ షిప్ పోటీలలో నిన్న సాయంత్రం పోటీయాలు 2-1 గోలులతో భోపాల్ పై గెలుపు సాధించింది. ఇంతకు ముందు ఈ రెండు జట్ల పోటీ రెండుసార్లు డ్రా అయి వుంది.

పాటియాలాకు విజయం సాధించి పెట్టిన ఘనత లెఫ్ట్ ఇన్ కామదాస్ దే. అతని పరుగు బాటును ఉపయోగించటంలోగల ఉపజ్ఞ అసాధారణమైనవి. రెండు గోలులూ అతనే చేశాడు.

భోపాల్ కు ఆ ఒక్క గోలూ పెనాల్టి కార్నర్ ద్వారా వచ్చింది. రైట్ బాక్ రజాక్ గట్టిగా కొట్టిన బంతిని పాటియాలా గోలీ ఆపలేక పోయాడు.

బాలుర బాల్ బాడ్మింటన్ పోటీలు

నరసరావుపేట, మార్చి 2: శ్రీ కళ్యాణ వేంకటేశ్వర బాలుర బాడ్మింటన్ టోర్నమెంటు సంఘం మార్చి 27 వ తేదీనుంచి నారాయణ నవలంలో బాలుర బాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నది. పాల్గొన గోరువారు మార్చి 18 వ తేదిలోగా టోర్నమెంటు సంఘం కార్యదర్శికి తమ దరఖాస్తులు పంపవలసి ఉన్నది.

దరఖాస్తు రుసుం పై పోటీలలో పాల్గొనేవారు ఒకటికి నాలుగు రూపాయలు, డబుల్స్ పోటీలకు జట్టు ఒకటికి రెండు రూపాయలు. 1959 మార్చి 1 వ తేదీకి 20 సంవత్సరాల లోపు వయసు కలిగినవారు మాత్రమే ఈ పోటీలలో పాల్గొనవచ్చు. స్వ. వి.

విజయవాడ క్రికెట్ పోటీ డ్రా

విజయవాడ, మార్చి 2: న్యూ రిక్రియేషన్ క్రికెట్ క్లబ్ జట్టు (విజయవాడ) కు, గాంధీ నగరంలోని హిందూ ఉన్నత పాఠశాలజట్టుకు నిన్న ఇక్కడి ఆంధ్ర జంక్షన్ క్లబ్ పైదానంలో జరిగిన క్రికెట్ పోటీ డ్రా అయినది. న్యూ రిక్రియేషన్ క్రికెట్ క్లబ్ జట్టు నాయకుడు కె. వి. ఆర్. మూర్తి బాటింగులోను, బౌలింగులోను కూడా విశేషమైన పాటవం ప్రదర్శించారు.

స్కోరు వివరాలు: హిందూ ఉన్నత పాఠశాలజట్టు—9 వికెట్లకు 68 పరుగులు చేసి మొదటి ఇన్నింగ్సు ముగిసినట్లు ప్రకటించారు (మురళి 28; కె. వి. ఆర్. మూర్తి 25 పరుగులకు 5). న్యూ రిక్రియేషన్ క్రికెట్ క్లబ్ మొదటి ఇన్నింగ్సు—105 (కె. వి. ఆర్. మూర్తి 60—9 బౌండరీలు కొట్టారు.) హిందూ ఉన్నతపాఠశాల జట్టు రెండవ ఇన్నింగ్సు-ర్ వికెట్లకు 78 (వి. మూర్తి 25; కె. వి. ఆర్. మూర్తి 27 పరుగులకు 5).

చతురంగం

రాష్ట్రపోటీలు తెనాలిలో నిర్వహించ నిర్ణయం

విజయవాడ, మార్చి 5: ఆంధ్రరాష్ట్ర చతురంగం సంఘం కార్య నిర్వాహక వర్గం ఫిబ్రవరి 28 వ తేదిని ఇక్కడ సమావేశమై, రాష్ట్ర చతురంగం ఛాంపియన్ షిప్ టూర్నమెంటు మే మొదటి వారంలో తెనాలిలో నిర్వహించడానికి నిశ్చయించినట్లు కార్యదర్శి శ్రీ వి. జి. కృష్ణమూర్తి తెలియపరచుతున్నారు. ఈ పనులకానికి సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ కె. నాగభూషణరావు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర ఛాంపియన్ షిప్ పోటీలను తెనాలిలో లజపతి రాయ్ మెమోరియల్ క్లబ్ నిర్వహిస్తుంది.

మొదటి ఆంధ్ర రాష్ట్ర విద్యార్థుల చతురంగం ఛాంపియన్ షిప్ పోటీలను కూడా రాష్ట్ర ఛాంపియన్ షిప్ టూర్నమెంటుకు ముందుగా నిర్వహించడానికి కార్యవర్గం నిశ్చయించినది. 25 సంవత్సరాలలోపు వయసు కలిగినవిద్యార్థులు అందరు ఈ పోటీలలో పాల్గొనవచ్చు. వాటిలో మొదటి మూడుస్థానాలు ఆక్రమించే వారిని మే 27 వ తేదినుంచి గుంటూరులో జరిగే మొదటి జాతీయ విద్యార్థి చతురంగం ఛాంపియన్ షిప్ పోటీలలో ఆంధ్రరాష్ట్ర పాల్గొనడానికి పంపుతారు.

రాష్ట్ర సంఘం నియమావళి రచించడానికి ఈదిగువ పేర్కొన్నవారితో ఒక ఉపసంఘం ఏర్పాటుచేశారు: శ్రీ డి. సూర్యనారాయణరావు, శ్రీ జి. కుటుంబరావు, శ్రీ ఎల్. నీలకంఠరావు, శ్రీ ఎ. త్రిపురాంబం, శ్రీ కె. నాగభూషణరావు.

ఆకాశవాణి

శుక్రవారం మార్చి 6

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6.30 సుప్రభాతం 6.35 కార్యక్రమ వివరణ 6.40 భక్తిరంజని 7 కె. వా. 7.15 ఎ. ఎస్. మాణిక్యశర్మ: వీణ 7.40 (విజయవాడనుండి రిలే) 8 ఆంగ్ల. వా. 8.15 హిం. వా. 8.30 భజన్.

మ॥ 12.30 స్త్రీ సంసార్ (హిందీ) 1 కార్మికుల కార్యక్రమము. 1.30 వనితా వార్తలు: హిందూస్థానీ గాత్ర సంగీతము 1.50 కె. వా. 2 వీణ 2.10 ఉర్దూలో వార్తలు. 2.20 పాఠశాలలకు (ఉర్దూ) 2.50 వాద్య బృందము 3 (విజయవాడనుండి రిలే) 3.30 విరామ సంగీతము 3.45 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 రూపకము (ఉర్దూ) 6.45 సుగమ్ సంగీత్ 7 కె. వా. 7.15 గాంధీదర్శ (హింది) 7.30 కర్ణాటక సంగీతము 9 ఆంగ్ల. వా. 9.30 (విజయవాడనుండి రిలే) 9.50 నిలయ విద్వాంసుడు: దాద్రా 10 వసుమతి వార్తలు 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)
(42.02 మీటర్లు)

ఉ॥ 6.30 ఎ పలె.

(30.86 మీటరు)

మ॥ 12.30 ఎ. ఎస్. మాణిక్యశర్మ: వీణ 1 ఎ పలె 1.50 కె. వా. 2 ఎ పలె 2.10 వీణ 2.20 పురందరదాసు కీర్తనలు 2.50 ఎ పలె.

(60.14 మీటర్లు)

సా॥ 6 ఎ పలె 6.15 గ్రామస్థుల కార్యక్రమము 7 కె. వా. 7.15 గ్రామ. కార్య. 7.30 ఎ పలె 9.15 (విజయవాడనుండి రిలే) 9.30 ఎ పలె 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ
(857.1 మీటర్లు)

ఉ॥ 6.30 శుభోదయం, ప్రసార వివరణ 6.40 భక్తిరంజని 7 కె లలితలో వార్తలు 7.15 (హైదరాబాదు నుండి రిలే) 7.40 గాంధీదర్శ 8 ఆంగ్లమున వా॥ 8.15 హిందిలో వార్తలు.

మ॥ 12.30 పేక్ మదీనాసాహెబ్ 1 కార్మికుల కార్యక్రమము 1.30 ఆకాశవాణి రికార్డులు 1.50 తెలుగున వార్తలు 3 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3.30 లలిత సంగీతం: పల్లెకొండ పిక్కిక 3.45 (హైదరాబాదు నుండి రిలే.)

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 గ్రామస్థుల కార్యక్రమము 7 తెలుగులో వార్తలు 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 (మద్రాసు నుండి రిలే) 9 ఆంగ్లమున వార్తలు 9.15 కొందరమాలు: కాటిక 9.30 లలిత సంగీతం: వి. పట్టాభిరామశర్మ 9.50 పేక్ మదీనా సాహెబ్ 10.30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(819.1 మీటర్లు)

ఉ॥ 6.55 మంగళగానం, 7.0 తుది ప్పాదల్ గళి 7.10 పేటి కార్యక్రమ వివరణ (తమిళము) 7.15 కె వా. (తిరుచ్చినుండి రిలే) 8.0 మధురగీతం.

మ॥ 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (తమిళము) 1.0 మాదరి విగప్పీ (తమిళము) 1.30 గానమంజరి 1.40 హిందీలో వా. 1.50 గీతమంజరి 2.0 తమిళమున వా. 2.10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (తమిళము.)

సా॥ 5.30 పయోలిని యుగళం 5.45 గాంధీదర్శ: ప్రసంగము (తమిళము) 6.0 భజన్ 6.5 ప్రాంతీయ శెయిదిగళ్ (తమిళము) 6.15 (తిరుచ్చినుండి రిలే) 7.15 కె వా. 7.30 కె. ఎస్. నారాయణస్వామి: వీణ 9.0 వాద్యగోష్ఠి 9.20 మెల్లిశై: లలితసంగీతం 9.45 సంగీతామృతం, ప్రసారసమాప్తి.

మద్రాసు-(బి)
(211.3, 41.32 మీటరు)

ఉ॥ 6.55 ఎపలె 7.00 తెలుగులో వార్తలు 7.15 సంగీత మంజరి 7.30 ఎపలె 8.0 ఆంగ్లమున వార్తలు.

(211.3, 31.28. మీటర్లు)

మ॥ 12.00 కార్మికుల కార్యక్రమము (తమిళము) 12.30 ఎపలె 1.0. కదంబం 1.30 ఆంగ్లమున వార్తలు 1.40 గీతమంజరి 1.50 తెలుగులో వార్తలు 2.00 లలిత సంగీతం 2.10 ఎపలె

(211.3, 60. 93 మీటర్లు)

సా॥ 5.30 పాశ్చాత్య సంగీతము 5.10 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లమున వార్తలు 6.05 ఎపలె 6.15 పంచామృతం సీరియల్ నాటిక (తమిళము) 6.30 ఎల్. కృష్ణన్ 7.00 తెలుగులో వార్తలు 7.15 సంగీతమాల 7.30 ఎపలె 9.00 ఆంగ్లమున వార్తలు 9.15 ఆంగ్ల ప్రసంగం టి. బాలకృష్ణన్ జాయుడు 9.25 వాద్య సంగీతము 9.30 శ్రోతలు కోరినపాటలు 10.30 ప్రసార సమాప్తి

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాదు, మార్చి 4: (శ్రీ కొత్తూరు వీరయ్యగుప్త, ఉప్మాన్ గంజ్, హైదరాబాదు.)

1 వన్నవియ్యం కొ.	57.00 పా62.00
2 దొడ్డువియ్యం	52.50/58.00
3 అప్పట్లువియ్యం	58.00/54.50
4 19 సంబరువియ్యం	54.00/55.00
5	50.81/50.62
11 తెలజొన్నలు	39.00/41.50
12 పసాతిజొన్నలు	84.00/85.00
13 పచ్చజొన్నలు	85/25.00
14 పసుపు	64 00/68.00
15 కందులు	67.50/71.00
16 ఎర్రకందులు చిన్నవి	57 00/60.56
17 పెసలు	57 00/60.00
18 మినుములు	56.00/59
20 శెనగలు	65.88
21 ఉలవలు	84 00/86.00
22 వేరుశెనగ	46.50/57.00
23 మిర్చి	180.00/205.00
24 చింతపండు	75.00/82.00
25 ఉరగడ్డ	18.75/21.00
26 గోధుమలు	76.00
27	64.50
29 తమలపాకులు	43 25/45.75
30 నువ్వులు	80.00/105.00
31 ఇలాతిపలలకు చిన్నది	62/68.00
32 ఇలాతిపలలకు పెద్దది	88/91
33 ఆముదాలు	59.00/62.00
34 పత్తిగింజలు	35.00/37.00
35 నూనె 12 శేరు	17.12/17.25
36 పెద్దకందిపప్పు	90 00/94 00
37 చిన్నకందిపప్పు	80.00/83.00
38 పెసరపప్పు	75.00/78.00
39 పెసరపప్పు	80.00/88.00
40 శెనగపప్పు	78
41 పిరోశనగపప్పు	78.00/88.00
42 లంకపప్పు	71/72
43 ధనియాలు	90 00/110.67
44 ఇలాతికాయ	68.00

న్యూయార్క్ దూది

మే వాయిదా ధరలు

న్యూయార్క్, మార్చి 4: న్యూయార్క్ కాటన్ మార్కెట్ ధరలు నేడనిధంగా ఉన్నవి.

నేటి ప్రారంభి ధర	35.70
ముగింపు ధర	58.59

రాష్ట్ర చతురంగం సంఘాన్ని సొసైటీస్ చట్టంక్రింద రెజిస్టరీ చేయించడానికి రాష్ట్ర శ్రీశాఖవారి అనుబంధ సంస్థగా చేయడానికి కూడా కార్యవర్గం నిశ్చయించినది.

రాష్ట్ర సంఘం కార్యదర్శిగా శ్రీ జి. ఆర్. కె. ఆర్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా, రేపల్లె తాలూకా అడవులదీవి పంచాయితీలో పల్లెపాలెం పంచాయితీకార్యాలయానికి రాంపు (Ramp) కట్టుటకు సీలు చేసిన కవర్లలో టెండర్లు 12-8-59 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు పంపవలసి పంచాయితీ ప్రెసిడెంటుగారికి తీసుకొనబడును. దాఖలైన టెండర్లు అదేరోజు సా. 4-30 గం. లకు తెరువబడును. నూటికి రు. 5/- ల ధరావతు చెల్లించి టెండరు దాఖలు చేయవలెను. మిగతా వివరములు ఆఫీసు వేళలందు తెలిసికొనవచ్చును.

ఎస్టిమేటు మొత్తము రు. 1900/-

వై. వి. రమణరావు,
ప్రెసిడెంటు, అడవులదీవి పంచాయితీ.

మీరు మలబార్ గ్లోరీ టాయిలెట్ సబ్బును ఎన్నుకొన్నది చాల మంచిపని

ది వెజిటబుల్ సోప్ వర్క్స్,
కోజికోడ్. 1.

లోటమల్లో అవకతవకలు కొందరికి...



కాని, ప్రతీవారికి ఆసక్తి

Parry's ప్యారీస్
మిఠాయిల్లోనే

తింటుకంటే, అవి అంత రుచిగలవి, అంత పరిశుభ్రమైనవి, అంత ఆరోగ్యప్రదాయకమైనవి అనుభవించేయువారు: ప్యారీస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్, మదరాసు.

PRS 123

మార్చి 7 వ తేదీ విడుదల

సుజనావారి

"సతీతులసి"

దర్శకత్వం: వి. మధుసూదనరావు
నిర్మాతలు: పి. శ్రీరామమూర్తి
సి. హెచ్. కుటుంబరావు

నటీనటులు:

యస్. వరలక్ష్మి, గుమ్మడి, కుటుంబరావు, సీత, పద్మనాభం, మిక్కిలినేని, తెలుగుమాల

గెస్ట్ ఆర్టిస్టులు:

కృష్ణకుమారి, మాలతి, రామశర్మ, అమర్‌నాథ్, మోహన.

చమ్రియా రిలీజ్

PRASADS—

ఎండకన్నెరుగని రాణీవాసంలోపుట్టి పెరిగి, అరణ్యవీరునిప్రేమించి, అతనికే తన జీవితం అంకితం చేసిన అభినవ యువతి కథ... ...

4 వ, వారం.



పంచరంగుల తెలుగు జంగిల్ చిత్రం
బసంత్ పిక్చర్స్ ...వారి...
A WADIA BROTHERS' PRODUCTION
జంగిల్ తెలుగు
FLOODLIGHT
C.H.E. PRABHAKARA RAO

...నిర్ఘాత, దర్శకుడు... ...మాటలు, పాటలు...
మోదీవారా వాడియా (పూర్ణా రివిజ్) శ్రీ శ్రీ

5 వ వారం!
న్యూ ఓరియంటల్ పిక్చర్స్
'ఢిల్లీ-కా-రంగ్'
(గేవాకలర్ దృశ్యములతో)
మాధవ్ - కిశోర్ - స్మృతిబిశ్వాస్
విజయవాడ - కేపిమహల్
నేటినుండి విశాఖపట్టణం - పెలెస్టు థ్యాటినోలో
—సవయూగ

ది చీరాల కో ఆపరేటీవు స్పిన్నింగు మిల్సు, లిమిటెడ్, చీరాల.
నోటీసు
ది చీరాల కో ఆపరేటీవు స్పిన్నింగు మిల్సు లిమిటెడ్, చీరాల వారు
దాగుల ప్రధాన మహాజనసభ గుంటూరుజిల్లా చీరాలయందు
"యూనిటేరియన్"లో ది 5-4-1959 మధ్యాహ్నము 3 గంటలకు జరుపబడును
కాబట్టి దానులందరు మహాజనసభకు హాజరు కావలెనని కోరుచున్నారు.
(బోర్డువారి ఆజ్ఞమేరకు)
విజయవాడ-2, తే 24-2-1959.
గంజి. పున్నయ్య, జనరల్ మేనేజరు.

మంత్రినిధి సహాయార్థం
"బొమ్మల ప్రదర్శనములు"
అణ్ణామలై హాలు, ఎస్ప్లనేడ్ నందు.
మార్కెట్ స్టేట్ సెంట్రల్ పబ్లిక్ థియేటర్
ఎస్. వి. ఒబ్రాజీ టోన్స్.
(పీపుల్స్ ఆర్టిస్టిక్ ఆఫ్ యు. ఎస్. ఎస్. ఆర్.)
వారి దర్శకత్వమున ప్రదర్శింతురు.
అల్లాదీన్స్ మ్యాజిక్ లాంప్
* తే 10-8-59 ది రాత్రి 9 గంటలకు * తే 11-8-59 సా॥ 6-30 కి.
* తే 12-8-59 ది సా॥ 6-30 కి. * తే 11-8-59 శు॥ 8-30 గంటలకు అగ్గిపుల్లలలో బడి పిల్లలకు ప్రత్యేక ప్రదర్శనము.
అపూర్వ సమ్మేళనము
* 12-8-59 సా॥ 6-30 కి * 13-8-59 సా॥ 6-30 కి.
భారతప్రభుత్వ సైంటిఫిక్ రిసర్చ్ అండ్ కల్చరల్ అఫేర్స్ శాఖ వారి యాజమాన్యమున జరుపబడుచున్నవి.
రేట్లు: రు. 5: 3: 2: 1: టిక్కెట్లు దొరకు చోట్లు:
బాక్ ఇండియన్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, లాయిడ్స్ రోడ్, రాయపేట. వై. ఎం. సి. ఎ. ఎస్ప్లనేడ్.
మూసీ మాగజీన్స్, మౌంట్ రోడ్, మద్రాస్, అణ్ణామలై హాలుదగ్గర.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6&7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.

తాడికొండ హైస్కూలు నూతన భవనాలు

కేంద్ర ప్రభుత్వంచే రు. 35 వేలు మంజూరు

తాడికొండ, మార్చి 2: శ్రీ వల్లంకి వెంకటప్పయ్యార్య ఉన్నత పాఠశాల నూతన భవనాల నిర్మాణానికి ద్వితీయ ప్రణాళికక్రింద కేంద్రప్రభుత్వం 35 వేలు మంజూరు చేసింది. 71,500 రూపాయల అంచనాతో పాఠశాల పాలక వర్గం 1960 మార్చికి భవన నిర్మాణాన్ని పూర్తి చేయవలసి యున్నది. పనులు ప్రారంభించారు. నిర్మాణం పూర్తి కాగానే 7 వ ఫారం (ప్రీ-యూనیవర్సిటీకోర్సు) కూడా ప్రారంభించేందుకు ప్రయత్నములు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

మార్కెట్ ధరలు

మద్రాసు

వెండి బంగారం ధరలు

మద్రాసు, మార్చి 4:

పసరసు (చిల్లరధర)	రు. 76-8-0
పెట్టా బంగారం (తులం)	131-8-0
మూసా బంగారం	రు. 119-8-0
వెండిదిమ్మెలు రెడీ (100 కు.)	198-4-0
వెండి చిల్లరధర (తులం)	2-0-0

పేరుసెనగ నూనె
(500 పౌనుల బాయిలు 1 కి)
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా
ఎక్స్ పెలర్ 8% యస్. యస్. ఏ. రెడీ రూ 882
(బాయిలు 1 కి రూ 25 ఎక్స్ పెజు తన్ను అమ్మకాల పన్నుతో సహా)

పేరుశనగపప్పు
(581 పౌనుల బాయిలు 1-కి)
(ఎండకాలపు పేరుశెనగ పంట)
సుపీరియర్ రు 178-174
బోల్డు రు 168-169

కొబ్బరినూనె
(87½ పౌనుల డబ్బా 1-కి)
క్వీలన్ యం. యస్. రూ 40.00
ఆశోక్ రూ 89 00
రాజా రూ 89.00
(అమ్మకంపన్ను అదనం)

ఆముదం
500 తిరుపత్తూరు 810.00

చక్కెర
(2 నెం)
సాధారణ కోట 112
సెలాం 112.44

బొంబాయి మార్కెట్

బొంబాయి, మార్చి 4:

వెండి రెడీ	రు. 195-4-0
బంగారం రెడీ	రు. 119-12-0
పసరసు	రు. 74-8-0